విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

ఆదాయ వనరుల పెంపుకు కృషి చేయాలి:డిఆర్డిఏ పిడి

విశాలాంధ్ర -చిత్తూరు : జిల్లా, మండల సమాఖ్యలు ఆదాయ వనరుల పెంపు దిశగా కృషి చేయాలని చిత్తూరు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పిడి తులసి చెప్పారు. మంగళవారం జిల్లా సమాఖ్య సమావేశ మందిరంలో జిల్లా సమాఖ్య సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ జిల్లా సమాఖ్య ఆధ్వర్యంలో ప్రస్తుతం కొనసాగుతున్న మొబైల్ చేయూత మార్టు లను మండల సమైక్య సమావేశం జరిగే ప్రాంతాలకు తీసుకెళ్లి విక్రయాలకు కొనసాగించాలన్నారు. ఈ మొబైల్ చేయూత మార్ట్ లు ద్వారా సుగంధ ద్రవ్యాలు, డ్రై ఫ్రూట్స్, కర్పూరము అగర్బత్తీలు సాంబ్రాణి వస్తువులతోపాటు చింతపండు రాగులను కూడా విక్రరించినట్లు తెలిపారు. ఈ మొబైల్ మార్ట్ లో నాణ్యతతో కూడిన వస్తువు లను సరసమైన ధరలకే వికరిస్తున్న విషయాన్ని గ్రామీణ ప్రాంతాల ప్రజలకు తెలియజేయాలన్నారు. తద్వారా విక్రయాలు పెరిగే అవకాశం ఉందన్నారు. అలాగే స్థానికంగా మంచి డిమాండ్ ఉన్న వస్తువులను గుర్తించి వాటిని విక్రయించే విధంగా మండల సమాఖ్యలో చర్యలు చేపట్టాలన్నారు. ఏ రోజు ఏ ప్రాంతానికి ఈ వాహనం వెళ్తుందో ముందుగానే ఈ విషయాన్ని ఆ ప్రాంత ప్రజలకు తెలపాలన్నారు. స్వయం సహాయక సంఘాలు గ్రామీణ ప్రజల్లో వీటిపై అవగాహన కల్పించాలన్నారు. ప్రతి మండల సమాఖ్య ఆదాయం పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. స్థానికంగా ఉన్న వనరులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎంఈజీటీ పథకంపై విస్తృత ప్రచారం చేసి గ్రామీణ ప్రాంత మహిళలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎం వెంకటేష్ డి ఆర్ డి ఏ సిబ్బంది జిల్లా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు

గృహ నిర్మాణాలు వేగవంతం చేయండి: మున్సిపల్ చైర్మన్

విశాలాంధ్ర - పుంగనూరు: మున్సిపల్ చైర్మన్ హలీం భాష పట్టణ పరిధిలో ఉన్న 16 సచివాలయాన్ని మంగళవారం రోజున సందర్శించి రికార్డులను పరిశీలించి అధికారులతో సమావేశం కావడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ పరిధిలో నిర్మాణంలో ఉన్న గృహాలను వేగవంతం చేసే విధంగా లబ్దిదారులతో అధికారులు సమావేశమై చర్యలు చేపట్టాలని కోరడం జరిగింది గృహ నిర్మాణాల వేగవంతమునకు నిధులు కొరత లేదని సాక్షాత్తు జిల్లా కలెక్టర్ హరి నారాయణ సూచించడం జరిగింది అన్నారు అలాగే పట్టణ పరిధిలో ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి వారికి ఇల్లు మంజూరు చేసే విధంగా అధికారులు చొరవ చూపాలని కోరడం జరిగింది అంతేగాక పట్టణ పరిధిలో ఉన్న అన్ని వార్డులలో కౌన్సిలర్లు ఇల్లు నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సాధించాలని కోరారు ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు మున్సిపల్ ఉద్యోగులు హౌసింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను సంఘటితంగా అడ్డుకోవాలి

విశాలాంధ్ర - కార్వేటినగరం: బాల్య వివాహాలను సంఘటితంగా అడ్డుకుని, బాలికల ఉన్నతికి, అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఉమెన్ ఎంపవర్మెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ సీఎన్ లత పేర్కొన్నారు. మంగళవారం కార్వేటినగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు జాతీయ బాలికా దినోత్సవాన్ని ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సీఎన్ లత మాట్లాడుతూ అమ్మాయిలోనే అమ్మతనం ఉందని, బాలికలను కాపాడుకోవాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిలోను ఉందని గుర్తు చేశారు. అనంతరం బాల్య వివాహాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ వెంకటేశన్, విష్ణుప్రియ, పావులూరి అశ్విని, జే కే సి మెంటర్ లోకేశ్వర్ విద్యార్థినీలు పాల్గొన్నారు. .

మంత్రికి మహిళలు మంగళ హారతులు

విశాలాంధ్ర - పాలసముద్రం : గడపగడప కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాడు వీర్లగుడి రామలింగాపురం తదితర గ్రామాల్లో మంత్రికి మహిళలు మంగళ హారతులు పట్టారు ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి జగనన్న పథకాలు వివరిస్తూ మీకు అందుతున్నాయా లేదని అడిగి తెలుసుకున్నారు అదేవిధంగా గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలు పెట్టి దోచుకోవడానికి సరిపోయిందని ఇన్ ఫుట్ సబ్సిడీని తప్పుడు రికార్డులు సృష్టించి నిధులను స్వాహా చేసిన ఘనత టిడిపి అని అన్నారు అదేవిధంగా చంద్రబాబు నాయుడు ఓటు కోసం ఒక్క రూపాయికే ఇల్లు ఇస్తానని ప్రజలను మోసం చేశారని ఇల్లు కట్టి చాలామంది అప్పుల పాలయ్యారని ఆయన అన్నారు మన ప్రభుత్వంలో కులం మతం పార్టీ చూడకుండా ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డి అని ఆయన అన్నారు అదేవిధంగా దత్త పుత్రుడు మొత్తం ఓట్లు మాకే వస్తాయని మాట్లాడుతున్నారని జగనన్నకు పేద ప్రజలు అండగా ఉన్నారని రాబోయే ఎన్నికల్లో జగనన్న ప్రభుత్వానికి ఓటు వేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్యామల శివ ప్రకాష్ రాజు మండల కన్వీనర్ తులసి యాదవ్ వైస్ ఎంపీపీ శేఖర్ యాదవ్ తాసిల్దార్ బాబు ఎంపీడీవో విద్యావతి ఏ ఈ గోవిందరాజులు ఏవో ఢిల్లీ బాబు పాల్గొన్నారు.

సస్యరక్షణతోనే అధిక దిగుబడులు సాధ్యం

విశాలాంధ్ర - కార్వేటినగరం: పంట సాగులో రైతులు సస్యరక్షణ పాటించినట్లయితే అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారిణి హేమలత అన్నారు. మంగళవారం మేజర్ పంచాయతీ కార్వేటినగరం పరిసర ప్రాంతాల్లో రైతులు సాగు చేసిన వరి, వేరుశెనగ, మిరప, రాగి పంటను పరిశీలించారు. ఈ సందం మాట్లాడుతూ రైతులు వ్యవ సాయ అధికారులు ఇచ్చే సూచనలు, సలహాలను పాటించిండం వల్ల పంటసాగులో. మంచి దిగుబడి సాధించ దానికి అవకాశం ఉందన్నారు. మిరప పంట నాటిన ప్రతి 15 రోజులు కొకసారి వేప నూనె పిచికారి చేయడం ద్వారా మిరప పంటకు ముడత రోగం దూరమవుతుందని, ఉధృతి ఎక్కువగా ఉంటే ఆకు పై ముడత నివారణకు ఇమిడాక్లోప్రిడ్ 0.2 మిల్లీ ని ఒక్క లీటరు నీటితో కలిపి పిచికారి చేసుకోవాలని, ఆకు కింద ముడత నివారణకు టోకన్ మందు 0.5 గ్రాములు. వేప నూనె 2 మిల్లీ. ఒక లీటర్ నీటితో కలిపి పిచికారి చేసుకోవచ్చన్నారు. జింకు లోపం నివారణకు ఆఖరి దుక్కిలో ఎకరానికి 20 కిలోల జింజ్ సల్ఫేట్ ఎరువు వాడాలన్నారు.

పాదయాత్ర గోడ పత్రికలను ఆవిష్కరించిన మాజీమంత్రి

విశాలాంధ్ర - కుప్పం: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు తనయుడు నారా లోకేష్ ఈ నెల 27 న యువగలం పాదయాత్ర ను చంద్రబాబు సొంత నియోజకవర్గం కుప్పం నుంచి ప్రారంబించనున్నరు. ఈ ఈ సందర్భంగా యువకులం సంబంధించినటు వంటి గోడ పత్రికలను మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి కుప్పం నియోజకవర్గ టిడిపి పార్టీ ఇంచార్జ్ పిఎస్ మునిరత్నం ఇంటివద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమే ప్రధాన ఉద్దేశం గా పాదయాత్రను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ ఇంచార్జ్ పిఎస్ మునిరత్నం, మాజీ ఏఎంసీ చైర్మన్ సతేంద్ర శేఖర్, జడ్పిటిసి రాజకుమార్, మాజీ ఎంపీపీ వెంకటేష్, మాజీ ఎమ్మెల్సీ గౌనీవారి శ్రీనివాసులు, తెదేపా నేతలు జకీర్, త్రిలోక్, శాంతారామ్, సతీష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలను బీజేపీ ప్రభుత్వం ముంచేస్తోంది : మాజీ ఎంపీ చింతామోహన్

విశాలాంధ్ర - కుప్పం : కుప్పం లో భారత్ జోడో యాత్ర ను చిత్తూరు జిల్లా డిసిసి ప్రెసిడెంట్ డాక్టర్ సురేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ చింతామోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పత్రిక మిత్రుల సమావేశంలో మాజీ ఎంపీ చింతామోహన్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో డిసిసి ప్రెసిడెంట్ డాక్టర్ సురేష్ బాబు తప్పకుండా మంత్రి అవుతారు అని, ఆయన పార్టీ కోసం కృషి చేస్తున్న ఫలితమే అది కావచ్చు అన్నారు. దేశంలో పేదవాడు, నిరుపేదలు అవుతున్నారు. దేశంలోనీ ప్రజలను బీజేపీ ప్రభుత్వం నిలువునా ముంచేస్తోంది. జీవో నెంబర్ 1 నిలబడదన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు డా. సురేష్ బాబు, కాంగ్రెస్ నేతలు రాజారాం, బాలాజీ, ప్రమోద్, కేశవులు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరణ చేస్తే ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవు

పలమనేరు - విశాలాంధ్ర: 35 వేల మంది కార్మికుల కుటుంబాలను ప్రైవేటీకరణ పేరుతో రోడ్డు పాలు చేయడానికి కేంద్రం ప్రభుత్వం చేస్తున్న కుట్రలను కార్మిక వర్గం దీటుగా ఎదుర్కోవాలని సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి యస్. నాగరాజు పిలుపు ఇచ్చారు. విశాఖ ఉక్కు స్టీల్ ప్లాంట్ నుబిజెపి ప్రభుత్వం ప్రైవేట్ పరం చేయడం మానుకోవాలన్నారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సిపిఐ.ఏఐటియుసి ఆధ్వర్యంలో పలమనేరు రెవెన్యూ డివిజనల్ (అర్‌డిఓ) కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఆంధ్ర రాష్ట్రంలోని విశాఖ మహానగరంలో ఉన్న ఉక్కు కర్మాగారాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడానికి వ్యతిరేకంగా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటియుసి) రాష్ట్ర సమితి పిలుపు మేరకు మంగళవారం పలమనేరు రెవెన్యూ డివిజనల్ కార్యాలయం వద్ద నియోజకవర్గ కార్యదర్శి ఎం.సుబ్రహ్మణ్యం నాయకత్వంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి యస్.నాగరాజు మాట్లాడుతూ. ఉమ్మడి ఏపీ రాష్ట్రంలో విశాఖ నగరంలో "విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు" అనే నినాదంతో విశాఖ ఉక్కు కర్మాగారం నిర్మాణానికి వేలాదిమంది విద్యార్థులు లాఠీ దెబ్బలు తిని ఉద్యమాలు చేస్తూవిశాఖ ఉక్కు నిర్మాణ ఉద్యమంలో 32 మంది ప్రాణ త్యాగాలు చేసి 67 మంది సిపిఐ, సిపిఎం ఎమ్మెల్యేలు ఇతర పార్టీలకు చెందిన ఎం ఎల్ ఏ లు రాజీనామాలు చేసి 16.500 నిర్వాసితులు 22 వేల ఎకరాలు భూములను రైతులు త్యాగం చేసి 64 గ్రామాలు ఊర్లను ఖాళీ చేసి విశాఖ ఉక్కు కర్మాగార నిర్మాణంలో 200 మంది ప్రాణాలు పోగొట్టుకొని ఉత్పత్తి జరిగేటప్పుడు 1280 ఉంది ఉద్యోగులు కార్మికులు మరణించడం కూడా జరిగింది. ఆంధ్ర రాష్ట్రంలోనే ఒకే కర్మాగారంలో 32 వేల మంది పని చేసే సంస్థ విశాఖ ఉక్కు కర్మాగారం ఒకటేనన్నారు. నవరత్నాల్లో ఒకటిగా పేరు పొందిన విశాఖ ఉక్కు 2005లోనే లాభాల బాటలో పయనించిందని విశాఖ ఉక్కు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం 4,850 కోట్లు పెట్టుబడి పెడితే విశాఖ ఉక్కు సంస్థ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పన్నుల రూపంలో 44 కోట్ల రూపాయలు చెల్లిస్తున్నదని మన రాష్ట్రానికి మాత్రమే సంవత్సరానికి 9 కోట్లు చెల్లిస్తున్న విశాఖ ఉక్కు కర్మాగారాన్ని బిజెపి మోడీ ప్రభుత్వం ప్రైవేటు వాళ్లకు అప్పజెప్పి 32 వేల మంది కార్మికుల కుటుంబాలను రోడ్డుపాలు చేయడానికి ప్రయత్నిస్తున్నదని కార్మిక వర్గం కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ఎండ కట్టాలని పిలుపునిచ్చారు. భారతదేశం లోనే చరిత్ర కలిగిన ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరణ చేస్తే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. అనంతరం ఆర్డీవో పరిపాలన అధికారి ద్వారా ఆర్డిఓ శివయ్యకు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యదర్శి మద్దెల సుబ్రహ్మణ్యం, సిపిఐ కార్యదర్శి బుర్ర మంజునాథ్ బాబు, మండలం కార్యదర్శి ఏ గుర్రప్ప,నాగేశ్వరరావు, వెంకటేష్ పాల్గొన్నారు.

ప్రజాసమస్య పరిష్కారానికి ప్రతిరూపం గడప గడపకు మన ప్రభుత్వం : ఎమ్మెల్సీ భరత్

విశాలాంధ్ర - కుప్పం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడపగడపకు మీ ప్రభుత్వం కార్యక్రమం ను శాంతిపురం మండలం కర్లగట్టు గ్రామ పంచాయతీ లో ఎమ్మెల్సీ భరత్ నిర్వహించారు. నవరత్నాలు, సంక్షేమ పథకాలు ద్వారా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన అనంతరం ప్రభుత్వం నుండి లబ్ధి పొందిన వివరాలు ప్రజలకు తెలియజేస్తూ వారి సమస్యలు సైతం పరిష్కరించే దిశగా గడపగడపకు మీ ప్రభుత్వం కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భరత్ మాట్లాడుతూ... వాలంటీర్ వ్యవస్థ ద్వారా మన యువతకు ఒక్కటే సారి రెండున్నర లక్షల మందికి ఉపాధి కల్పించారు,నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన చేశారని, ఆ వాలంటీర్లే నేడు అనునిత్యం ప్రజలకు అండగా నిలుస్తూ సేవలు అందించేలా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకు ప్రభుత్వం చేరువయ్యిందని, వారి ద్వారా అనేకమైన ప్రభుత్వ సేవలు అందించడం జరుగుతోందన్నరు. ప్రతి కుటుంబానికి వారికి జీవనోపాధి కల్పించే దిశగా ఎన్నో పథకాలను తీసుకొచ్చి రాష్ట్ర అభివృద్ధికి సీఎం జగన్ మోహన్ రెడ్డి తోడపడుతున్నారని ఎమ్మెల్సీ భరత్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి ప్రభుత్వ అధికారులు, జడ్పిటిసి శ్రీనివాసులు, ఎంపీపీ వసుంధర కోదండ రెడ్డి, వైకాపా నేతలు దండపాని, వెంకటాచలం, రఘు తదితరులు పాల్గొన్నారు.

ఉగాది నాటికి ఇండ్ల నిర్మాణాలకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయండి:కలెక్టర్

పలమనేరు - విశాలాంధ్ర : పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో భాగంగా ఉగాదినాటికి ఇండ్ల నిర్మాణాలకు సంబంధించి నిర్దే శించిన లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ యం. హరి నారాయణన్ గృహ నిర్మాణ శాఖ ఇంజనీర్ల ను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా గంటావూరు సచివాలయ పనితీరు నూతనంగా నిర్మిస్తున్న ఏరియా ఆసుపత్రి నిర్మాణ పనులను జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మధ్యా హ్న భోజన నాణ్యత ను బొమ్మి దొడ్డి హౌసింగ్ లేఔట్ నందుఇండ్లనిర్మాణాల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయి పర్యటన లోభాగంగా గంటావూరుసచివాలయం లో వివిధ సం క్షేమ పథకాల ద్వారా అర్హత అనర్హత లబ్ధి దారుల జాబితాలను పరిశీలించారు. ఆసుపత్రి పనులను వేగంగా పూర్తి చేసి ప్రజలకు త్వరగా అందు బాటులోకి తీసుకొని వచ్చి వైద్య సేవలు అందించేందుకు చర్యలు చేపట్టాలని డిసిహెచ్ ఎస్ డాక్టర్ నాయక్ ను, ఏ పి ఎమ్ ఐ డి సి డీఈ ను ఆదే శించారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను పరిశీ లించి మధ్యాహ్న భోజనంను తనిఖీ చేశారు. విద్యార్థులకు రుచికరంగా భోజ నాన్ని అందించాలని ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం కోడిగుడ్లు చిక్కి విద్యార్థులకు అందజేయాలని ప్రధానో పాధ్యాయులనుఆదే శించారు. పలమనేరుబొమ్మి దొడ్డి హౌసింగ్ లేఔట్ పరిశీలించి ఇండ్ల నిర్మాణ పురో గతిని తనిఖీ చేశారు. ఈ బొమ్మి దొడ్డి లే ఔట్ నందు మొత్తం 2086 ఇండ్లకు గాను 254 ఇండ్లు పూర్తి కాగా మిగిలిన ఇం డ్లు వివిధ దశలలో కలవని గృహ నిర్మా ణ శాఖ అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఉగాది నాటికి నిర్దేశించినగృహ నిర్మాణ లక్ష్యాలను అధికారులు పూర్తి చేసే దిశగా ఇండ్ల నిర్మాణ పురోగతిలో వేగం పెంచాలని గృహ నిర్మాణ శాఖ అధికారులతో పాటు ఇంజనీరింగ్ అసిస్టెం ట్లనుఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, ఎంఈఓ లీలారాణి,ఇతర అధికారులు పాల్గొన్నారు.

పేదలకు న్యాయ సేవ అధికార సంస్థ అండగా ఉంటుంది: సీనియర్ సివిల్ జడ్జి

విశాలాంధ్ర - చిత్తూరు: కేసులకు సంబంధించి న్యాయవాదిని పెట్టుకోలేని స్తోమత లేని వారు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ద్వారా న్యాయం పొందవచ్చునని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ. కరుణ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఓంకార్, జాతీయ నిర్మాణ శిక్షణ సంస్థ సహాయ సంచాలకులు విజయ్ ప్రతాప్ ల తో కలసి చిత్తూరు ఇరువారం, విభిన్న ప్రతిభావంతుల కాలనీయందు జాతీయ నిర్మాణ శిక్షణ సంస్థ కేంద్రం నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మరియు కార్మిక శాఖ ఆధ్వర్యంలో అసంఘటిత కార్మికులకు ఇశ్రామ్ కార్డ్ పంపిణీ, కార్డులు నమోదు ప్రక్రియపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసులకు సంబంధించి న్యాయవాదిని పెట్టుకోలేని, స్తోమత లేని ప్రజలు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థను సంప్రదించిన ఎడల వారికి న్యాయవాదిని నియమించి కేసులు పరిష్కారం చేయుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతి స్త్రీ కూడా ఉచిత న్యాయ సేవలు పొందవచ్చునని, ప్రజలు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ద్వారా ఉచితంగా న్యాయం పొందవచ్చునని తెలిపారు. అంతేకాకుండా కార్మికులకు సంబంధించి ఎక్కడైనా అన్యాయం జరిగినా కూడా జిల్లా కార్మిక శాఖను లేదా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థను సంప్రదించిన ఎడల వారికి సంబంధిత నిర్మాణ రంగ యజమాని తగిన నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ఓంకార్ జాతీయ నిర్మాణ శిక్షణ సంస్థ సంచాలకులు విజయ్ ప్రతాప్ స్థానిక కార్పొరేటర్ అశోక్ కార్మిక శాఖ సహాయ లేబర్ ఆఫీసర్ జగదీష్ బాబు, సర్కిల్ ఇన్స్పెక్టర్ భాస్కర్, స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మేనేజర్ గుణశేఖర్ రెడ్డి, మునెప్ప,కార్మిక శాఖ సీనియర్ సహాయకులు ఎలిజబెత్, సిబ్బంది కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణ పనులు వేగవంతం చేయండి

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు : మండలంలోని కనికలమ్మ కాలనీ ఎల్లమ్మ రాజుపల్లి జగనన్న లేవిట్ ను మంగళ వారం నాడు ఎంపీడీవో శ్రీదేవి పరిశీలించారు ఈ సందర్భంగా లబ్ధిదా రులతో ఆమె మాట్లాడుతూ ఇంటి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు అదేవిధంగా సకాలంలో బిల్లులు అందుతున్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు అదే విధం గా ఇంజనీరింగ్ అసిస్టెంట్లు దగ్గరుండి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు జగనన్న కాలనీలో వసతులపై ప్రత్యేక దృష్టి సారిం చాలని హౌసింగ్ సిబ్బందిని ఆదేశించారు

పారిశుద్ధ కార్మికులకు పెండింగ్ జీతాలు ఇవ్వాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య డిమాండ్

విశాలాంధ్ర - నగరి : నగరి ఆర్డీవో కార్యాల యం దగ్గర ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేసే పారి శుద్ధ కార్మికులకు జీతాలు సక్రంగా చెల్లించడం లేదని అనేక పోరాటాలు చేసిన ప్రభుత్వము గాని సంబంధించిన కాంట్రాక్టర్ గాని స్పందించలేదు, వినతిపత్రం జరిగింది. సంబంధించిన కాంట్రాక్టర్ కార్మికులకు రావాల్సిన జీతాలు ఇవ్వడంలో కానీ పిఎఫ్ ఈఎస్ఐ చెల్లించడంలో గాని నిర్లక్ష్యం వహిస్తున్నారు. దీనిపైన ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఏ ఐ టి యు సి డిమాండ్ చేస్తున్నది, జిల్లాలో ఉన్న వైద్యాధికారులు కనీసం కార్మికులకు జిల్లాలు చెల్లించలేదు సంబంధించిన కాంట్రాక్ట్ తో మాట్లాడి జీతాలు చెల్లించే దానికి కూడా నిర్లక్ష్యం వహిస్తున్నారు కావున ప్రభుత్వం వెంటనే స్పందించి జీతాలు వేయాల న్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి పట్టణ నాయకులు వ్యాలన్ భాషా విజయకుమార్ ఏరియా హాస్పిటల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శి నగోమి, సెల్వి , అమ్ములు సుజాత ప్రభాకర, రాజశేఖర్ కార్మికులు పాల్గొన్నారు

లోకేష్ ప్రజల్లోకెళితే వైసీపీ ఇంటికెళ్లాసిందే : మాజీ మంత్రి

విశాలాంధ్ర - కుప్పం : నారా లోకేష్ ఈ నెల 27 న యువగలం పాదయాత్ర నీ అధికార పార్టీ అడ్డుకునే ప్రయత్నాలు చేస్తోందని మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ మా యువనేత నారా లోకేష్ నిర్వహించబోతున్న పాదయాత్రకు అడ్డంకులు అడుగడుగునా సృష్టించే ప్రయత్నంలో సీఎం జగన్ రెడ్డి ఉన్నారని అన్నారు. యువగళం పాదయాత్ర కు షరతులతో కూడిన అనుమతులను కుప్పం టీడీపీ కార్యాలయానికి పోలీసులు తీసుకొచ్చారని, షరతులతో కూడిన అనుమతులు తీసుకునేందుకు నిరాకరించామన్నరు. పాదయాత్ర కి సంబంధించిన షరతులను సుదీర్ఘమగా టీడీపీ లీగల్ సెల్ తో చర్చించిన నారా లోకేష్ పాదయాత్ర కి ప్రభుత్వం,పోలీసులు ఇచ్చిన అనుమతులు ఆమోధ్యాయోగ్యం కాదు 29 షరతులతో కూడిన అనుమతులు ఇచ్చినా ఇవ్వకపోయినా ఒక్కటే అన్నారు. 2017 లో వైసీపీ కి రాష్ట్రం మొత్తం తిరిగేందుకు ఒకే ఒక్క సింగిల్ పేపర్ లో అనుమతులు టీడీపీ ప్రభుత్వం ఇచ్చింది అని, కానీ ఇప్పుడు నియోజకవర్గానికి ఒకసారి అనుమతులు తీసుకోవాలని పోలీసులు చెప్తున్నారన్నారు. మేము రాత్రి 10 గంటలవరకు అనుమతులు కోరితే సాయంత్రం 5.35 వరకే అనుమతులు ఇచ్చారని, మేము ఒప్పుకోనే ప్రసక్తే లేదన్నారు. లోకేష్ పాదయాత్రను పట్టించుకోవాల్సిన అవసరం లేదంటున్న వైసీపీ మంత్రులు అనుమతుల విషయంలో ఎందుకు ఇంత భయపడుతున్నారు, లోకేష్ ప్రజల్లోకెళితే వైసీపీ చాప చుట్టి ఇంటికెళ్లాసిందే అని అందుకే వైసీపీ మంత్రులు ఇలా ప్రవర్తిస్తున్నారా అని ప్రశ్నించారు. మేము అప్పుడు 2017లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాదయాత్రకు ఇచ్చిన అనుమతులులాగే వైసీపీ కూడా మా యువ నేత నారా లోకేష్ పాదయాత్రకు ఎలాంటి నిబంధనలు లేకుండా అనుమతులు ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. ఈ పత్రికా మిత్రుల సమావేశంలో తెదేపా నేత పులివర్తి నాని పాల్గొన్నారు.

యువగళం జయప్రదం చేయండి

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శుక్రవారం నుంచి కుప్పంలో చేపడుతున్న యువగళం పాదయాత్రను జయప్రదం చేయాలని రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు రామనాథం నాయుడు ఒక ప్రకటనలో కోరారు. నారా లోకేష్ పాద యాత్ర రాష్ట్రానికి కీలక మలుపు కానున్నదని టిడిపి నాయకులు ,కార్యకర్తలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రైతుభరోసా కేంద్రాలపై విజిలెన్స్ సోదాలు

విశాలాంధ్ర-వెదురుకుప్పం: మండలంలోని పెరుమాళ్ళ పల్లి రైతు భరోసా కేంద్రంలో మంగళవారం తిరుపతి విజిలెన్స్ అధికారులు సోదాలు నిర్వహించారు. రికార్డులు పరిశీలించారు. అనంతరం పంటపొలాల్లో పర్యటించి సాగు స్థితిగతులను పరిశీలించారు. రైతులకు ఎరువులు,పురుగుమందులు కొరత ఏర్పడకుండా చూడాలని స్థానిక అధికారులకు చెప్పారు. వ్యవసాయ అధికారులు, సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండి ప్రభుత్వ పరంగా అందే సేవల్ని అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ వెంకటరవి,ఏ ఆర్.విజయ్ కుమార్,మండల వ్యవసాయ అధికారి వనిత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హరీష్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - ఐరాల : పూతలపట్టు నియోజకవర్గం వైయస్సార్సీపి సేవాదళ్ అధ్యక్షుడు హరీష్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా తన నివాసం వద్ద పి.ఎం.ఆర్ .యూత్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, శాలువా తో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి యూత్ కన్వీనర్ రాగూరి భార్గవ్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ధనంజయ,మండల సేవాదళ్ అధ్యక్షుడు బ్రహ్మ తేజ, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బుల్లెట్ రాము, మండల కో ఆప్షన్ సభ్యులు హారున్ భాష,మోహన్, పిఎంఆర్‌యూత్ రాజేష్, ఢిల్లీ ప్రతాప్, చిరంజీవి,మహేంద్ర,బాలు,అజయ్,సమీర్,విష్ణు,దేవేంద్ర, పాల్గొన్నారు.

రహదారి భద్రత నియమాలు పాటించాలి

పలమనేరు - విశాలాంధ్ర : 34వ రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా ఈ నెల 18వ తేదీ నుండి నేటి వరకు ఆర్టీవో చెక్ పోస్ట్ నందు రహదారి భద్రత వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. సరుకు రవాణా వాహన చోదకులకు తగు సూచనలు అందించారు. ఎక్కడైనా రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మోటర్ వాహన తనిఖీ అధికారి ఆంజనేయ ప్రసాద్, భూషణ్ రెడ్డి, సహాయ మోటర్ వాహన తనిఖీ అధికారి దీపిక,హరి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు జాతీయ ఓటరు దినోత్సవం

విశాలాంధ్ర - చిత్తూరు: జాతీయ ఓటరు దినోత్సవాన్ని పుష్కరించుకుని బుధవారం చిత్తూరు నగరంలో మానవహారంతో పాటు ర్యాలీ నిర్వహించినారు. అనంతరం అంబేద్కర్ సమావేశ మందిరంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి సీనియర్ సిటిజన్లకు సన్మానం తో పాటు కొత్తగా ఓటర్లుగా నమోదైన యువతి యువకులకు గుర్తింపు కార్డులను ఇవ్వనున్నారు. జిల్లాలో ఓటర్ నమోదు ప్రక్రియలో విశేష ప్రతిభ కనబరిచినందుకు జిల్లా కలెక్టర్ హరి నారాయణ కు విజయవాడలో గవర్నర్ ప్రత్యేక పురస్కారాన్ని అందజేయనున్నారు.

ఆడపిల్లను రక్షిద్దాం- జీవితాన్ని నిలబడదాం

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు:- ఆడపిల్లను రక్షించి జీవితాన్ని నిలబెట్టాలని వైద్య అధికారిణి జానకి రావు అన్నారు .పులిచెర్ల మండలం కల్లూరు పిహెచ్‌సి లో మంగళ వారం జాతీయ బాలిక దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వైద్య అధికారిణి మాట్లాడుతూ ఆడపిల్లలకు భవిష్యత్తులో ఎన్నో ఉపాధి అవకాశాలు ఉన్నాయని మగ పిల్లలు, ఆడపిల్లలు వేరుగా చూడరాదని పిల్లలందరూ సమానమేనని అన్నారు. అనంతరం బాలికా సంరక్షణ పై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్వాడీల్లో కోడిగుడ్లు పంపిణీ

విశాలాంధ్ర-వెదురుకుప్పం: అంగన్వాడీ కేంద్రాల్లో 7 నెలల నుంచి 3 సంవత్సరాలలోపు గల పిల్లలు లోపపోషణ ఉన్న వారికి ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న కోడిగుడ్డు తో పాటు మరో కోడిగుడ్డు అందించి సాధారణ స్థితికి తీసుకురావాలని జిల్లా పాలనాధికారి ఆదేశాలు ఇచ్చారు.అయితే ఈ అదనపు గుడ్డు అందించడానికి దాతల సహాయం తీసుకోవాలని ఐసీడిసి ప్రాజెక్టు లకు ఆదేశాలు అందాయి.ఈ క్రమంలో వెదురుకుప్పం మండలంలోని లోపపోషణ పిల్లలు ఉన్న కేంద్రాల్లో పలువురు దాతలు కోడిగుడ్లు మంగళవారం అందించారు.ఈ క్రమంలో వెదురుకుప్పం దళితవాడ లోని అంగన్వాడీ కేంద్రం లో వైకాపా నాయకులు రామయ్య కోడిగుడ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ జయసుధ,కార్యకర్త విజయమ్మ,తదితరులు పాల్గొన్నారు.

మాగాండ్లపల్లిలో మండల ఎంపీపీ విస్తృత పర్యటన

విశాలాంధ్ర - పుంగనూరు: మండలంలోని మాగాండ్లపల్లి పంచాయతీ పరిధిలో మండల ఎంపీపీ భాస్కర్ రెడ్డి మంగళవారం రోజున విస్తృత పర్యటన చేపట్టడం జరిగింది ఈ పర్యటనలో గ్రామ సచివాలయాన్ని ప్రభుత్వ పాఠశాలను రైతు భరోసా కేంద్రాన్ని అంగన్వాడి సెంటర్ ను ఆకస్మిక తనిఖీలు చేసి ఉపాధ్యాయుల ఉద్యోగుల పనితీరును పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉండి ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చి పరిష్కరించే విధంగా పనిచేయాలని కోరారు. గ్రామాల్లో ఏ అభివృద్ధి కార్యక్రమం చేపట్టాలన్న ఎలాంటి నిధులు కొరత లేదని తెలిపారు రాష్ట్ర మంత్రిపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి ఆధ్వర్యంలో మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామని ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలోరాజంపేటపార్లమెంట్ జిల్లా వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 25న జాతీయ ఓటర్ల దినోత్సవం: జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : 25 న జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఓటర్ల అవగాహనా ర్యాలీ, సదస్సు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 25 న బుధవారం ఉదయం 10 గంటల నుండి కొత్త మునిసిపల్ కార్పోరేషన్ కార్యాలయం నుండి ర్యాలీ ప్రారంభమై, టౌన్ క్లబ్ కూడలిలో మానవహారం ఏర్పాటు, స్థానిక ఎస్.వి. యూనివర్సిటీ ఆడిటోరియంలో ఓటర్ల అవగాహనా సదస్సు నిర్వహించి ఓటర్ల నమోదు, పరిశీలనలో ప్రతిభ కనబరచి ఎన్నికల విధులు నిర్వహించిన అధికారులకు, సిబ్బందికి బెస్ట్ ఎలెక్టరోరల్ ప్రాక్టీసెస్ అవార్డులను ఇ.ఆర్.ఓ. లకు, ఎ.ఈ.ఆర్.ఓ.లకు అందించనున్నట్లు తెలిపారు. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ - 2023 లో ప్రతిభ కనబరచిన (6 బి ఫారం, ఆధార్ సేకరణలో అత్యంత సమన్వయ కనబరచిన) బూత్ లెవెల్ ఆఫీసర్ (బి.ఆర్.ఓ), ఎం.ఆర్.పల్లి పోలింగ్ స్టేషన్ - 244 కె.జె.నీలుఫర్ కు రాష్ట్ర స్థాయి ఎస్.వి.డి. - 2023 అవార్డును విజయవాడలో అందుకోనున్నారని కలెక్టర్ వివరించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని నేడు జిల్లా కలెక్టరేట్ లో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగిందని వివరించారు.

మహిళా వర్శిటిలో ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం

విశాలాంధ్ర - తిరుపతి ఎస్వీయూ: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని మహి ళా అధ్యయన కేంద్రం, విభాగం, ఎన్ఎస్ ఎస్ ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవ కార్యక్ర మాన్ని మంగళవారం ఘనంగా నిర్వ హిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎన్. రజని మాట్లాడుతూ మహిళా సాధికారత గురించి వివరించారు. మహిళా అధ్యయన కేంద్రం రీడర్ డాక్టర్ డి. ఉమాదేవి జాతీయ బాలికల దినోత్సవం ప్రాముఖ్య తను తెలుపుతూ సాంఘిక దురాచారాలైనటువంటి బాల్య వివాహాలు, భ్రూణ హత్యలు, శిశు మరణాలు, బాలికలకు వ్యతిరేకంగా జరిగే వివిధ రకాల హింసలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యయన కేంద్రం, విభాగం ఇన్చార్జ్ హెడ్ డాక్టర్ పి. మాధవి, బోధన, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చెవిరెడ్డికి తెలంగాణ సీఎం స్పెషల్ చీఫ్ సెక్రటరీ పరామర్శ

- తుమ్మలగుంటకు చేరుకున్న సీనియర్ ఐఏఎస్ అధికారి నరసింహారావు దంపతులు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు స్పెషల్ చీఫ్ సెక్రటరీ, సీనియర్ ఐఏఎస్ అధికారి నరసింహారావు ఏపీ ప్రభుత్వ విప్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని పరామర్శించారు. మంగళవారం తుమ్మలగుంట గ్రామంలోని చెవిరెడ్డి ఇంటికి చేరుకున్న స్పెషల్ చీఫ్ సెక్రటరీ నరసింహారావు దంపతులు కుటుంబ సభ్యులతో కొంత సమయం గడిపారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి తండ్రి సుబ్రమణ్యం రెడ్డి (మణిరెడ్డి) మరణం పట్ల సంతాపం వ్యక్తం చేసిన సీనియర్ ఐఏఎస్ అధికారి నరసింహ రావు మణిరెడ్డితో తనకున్న అనుబంధం, ఆత్మీయతను గుర్తు చేసుకుని ఆ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే చెవిరెడ్డితో పాటు ఆయన తల్లి మునిరత్నమ్మలను ఎంతో ఆప్యాయంగా పలుకరించి మనో ధైర్యంగా జీవనం సాగించాలని ఓదార్చారు.

రాస్ సంఘాలకు ఆడిట్ పై అవగాహన సదస్సు

- ఆడిట్ విభాగ అధిపతి బాలాజీ రెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : రాస్ సంఘాలకు ఆడిట్‌పై అవగాహన కల్పించినట్లు అంతర్గత ఆడిట్ విభాగ అధిపతి బాలాజీ రెడ్డి మంగళవారం తెలిపారు. రాస్ మహిళా జ్యోతి మ్యూచువల్ బెనిఫిట్రస్ట్, ఇందిరా నగర్, కరకంబాడి నందు రాష్ట్రీయ సేవాసమితి పొదుపు సం ఘాల సంచాలకులు వి. నాగరాజు ఆదేశానుసారం పొదుపు సంఘాలను. ప్రతి సంవత్సరము పొదుపు సంఘాల అంతర్గత ఆడిట్ విభాగము ద్వారా ఆడిట్ చేసి ప్రతి సంఘానికి ఆడిట్ రిపోర్ట్ అందించడం జరుగుతుంది. దీనిలో భాగంగా గత నెలలో ఇందిరా నగర్ క్లస్టర్లో ఉన్న 56 సంఘాలను, 688 మంది సభ్యులకు సంబంధించి ,అన్ని పుస్తకాలను, పొదుపు నుంచి, ఆఫీసు నుంచి ఇచ్చిన అప్పులు గురించి పొదుపుల పై వడ్డీలు, మూల నిధిలో భాగం, బ్యాంకు లావాదేవీలకు సంబంధించిన అన్ని లెక్కలను, సంఘాలు జరుపు సమయములోనే, అందరి సభ్యుల సమక్షంలో ఆడిట్ చేయించి, మంగళవారం సమావేశాన్ని ఏర్పాటు చేసి, ప్రతి సంఘానికి ఇద్దరు లీడర్లను పిలిపించి ఆడిట్ రిపోర్ట్ అందించి, అంతర్గత ఆడిట్ విభాగ అధిపతి బాలాజీ రెడ్డి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ జి.వెంకటేష్ మాట్లాడుతూ ప్రతి సంఘాన్ని, పారదర్శకంగా, అందరి సమక్షంలో ఆడిట్ చేసి, సంఘాల లెక్కలన్నీ సరిచూసి అవగాహన కల్పించి, సంఘాల, ట్రస్ట్ అభివృద్ధికి సహకరిస్తున్నందులకు కృతజ్ఞ తలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంకట కుమార్, బాలాజీ, ఇందుమతి, నాగమణి, జ్యోతి, గౌతమి, స్వాతి, శంకరయ్య క్లస్టర్ లీడర్లు పాల్గొన్నారు.

పాము కాటుపై ప్రజలకు అవగాహన అవసరం

- డాక్టర్ జైదీప్ మీనన్

విశాలాంధ్ర - తిరుపతి ఎస్వీయూ: ప్రజలు, విద్యార్థులకు వివిధ రకాల పాముల కాట్లపై అవగాహన అవసరమని కేరళ రాష్ట్రంలోని ఎర్నాకులం నందలి అమృత ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ సెంటర్ వైద్యులు డాక్టర్ జైదీప్ సి మీనన్ పేర్కొన్నారు. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని జంతు శాస్త్ర విభాగం నందు విశ్రాంత అధ్యాపకులు ఆచార్య మచ్చా భాస్కర్ పర్యవేక్షణలో నేషన్ వైడ్ స్టడీ టు ఎస్టిమేట్ ది ఇన్సిడెన్స్, మోర్టాలిటి, మార్బిడిటీ అండ్ ఎకనామిక్ బర్డన్ డ్యూ టు స్నేక్ బైట్స్ ఇన్ ఇండియా అనే అంశంపై జరుగుతున్న ఐసిఎంఆర్ ప్రాజెక్ట్ లో భాగంగా మంగళవారం నేషనల్ స్టడీ ఆన్ స్నేక్ బైట్స్ పై విద్యార్థులకు సెమినార్ హాలులో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జైదీప్ మీనన్ మాట్లాడుతూ పాములు విషసభావం కలిగినవని, విద్యార్థులు, ప్రజలు వాటిపట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పాములోని వివిధ రకాలను కూలంకుషంగా వివరించారు. వివిధ రకాల పాముల కాట్లను ఎలా గుర్తించాలో కూడా తెలిపారు. పాముల లక్షణాలు, అవి నివసించే ప్రాంతాలు, విషస్వభావం గురించి తెలిపారు. పాముకాటుకు గురికాకుండా ప్రజలు తీసుకోవాల్సిన చర్యలు వివరించారు. పాముకాటుకు గురైన వ్యక్తులు తీసుకోవలసిన జాగ్రత్తలను, తక్షణం అందించాల్సిన ప్రథమ చికిత్సల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జంతుశాస్త్ర విభాగాధిపతి ఆచార్య ఎస్. కిషోర్, ఐసిఎంఆర్ ప్రాజెక్ట్ ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ ఆచార్య ఎం. భాస్కర్, అధ్యాపకులు డాక్టర్ ఎం. రాజశేఖర్, తితిదే ఉద్యోగి భాస్కర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటిసేవలో నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ నేషనల్ చైర్మన్ నాగేశ్వరరావు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి : దక్షిణ కైలాసంగా పేరుగాంచిన శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ నేషనల్ చైర్మన్ నాగేశ్వరరావు, మరియునేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ సౌత్ ఇండియా ఇన్చార్జి బాలకృష్ణ, నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ ఏపీ, తెలంగాణ, టెక్నికల్ ఇంచార్జ్ సుధాకర్ ఆలయానికి విచ్చేశారు. వీరికి నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ ఆంధ్రప్రదేశ్ సభ్యులు ఘన స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక దర్శన ఏర్పాట్లు కల్పించారు. అనంతరం స్వామి అమ్మవారులను దర్శిం చుకున్నారు. దక్షిణామూర్తి సన్నిధి వద్ద ఆలయ వేద పండితులు ఆశీర్వచనం అందించగా స్వామి అమ్మవార్ల చిత్రపటాలను తీర్థప్రసాదాలను ఆలయ అధికారులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ చైర్మన్ కోటేశ్వర బాబు, నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ ఆంధ్ర ప్రదేశ్ ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి ,నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ వేణు గోపాల్ రెడ్డి, నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ఆంధ్రప్రదేశ్ అబ్జర్వర్ వెంకటేష్, నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ ఆంధ్రప్రదేశ్ సహాయ కార్యదర్శి సుబ్రహ్మణ్యం, నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ తిరుపతి జిల్లా చైర్మన్ సుజిత్ శంకర్ రెడ్డి, బిజెపి యువనేత భరత్, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత హోమియో వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

- బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి కోలా ఆనంద్ కుమార్

విశాలాంధ్ర -కే.వీ.బీ పురం : తేజ భారత్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు కోలా విశాలాక్షి ఆనంద్ కుమార్ నేతృత్వంలో ఈనెల 26 మరియు 27 గురువారం శుక్రవారం రెండు రోజులు తిరుపతి జిల్లా కెవిబిపురం మండలం కాట్రపల్లి గ్రామంలో జరిగే ఉచిత హోమియో వైద్య శిబిరాన్ని మండల ప్రజలు మరియు ప్రక్క మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర బిజెపి మీడియా ప్రతినిధి శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ అధ్యక్షులు కాట్రపల్లి గ్రామ నివాసి కోలా ఆనంద్ కుమార్ తెలిపారు. కాట్రపల్లి లో జరిగిన విలేకరుల సమావేశంలో హోమియో వైద్య శిబిరానికి సంబంధిం చిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వైద్య శిబిరాన్ని సత్యవేడు నియోజకవర్గం శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం ప్రారంభిస్తారని ఈ కార్యక్రమానికి మండల కన్వీనర్ రాష్ట్ర హిస్టరీ అకాడమిక్ డైరెక్టర్ కృష్ణయ్య,ఎంపీపీ రాయదుర్గం ముని లక్ష్మీ, నందకుమార్, మరియు జడ్పిటిసి మూర్తి ,మునెమ్మ ,సుబ్బయ్య ,లతో పాటు మండల నేతలు అదేవిధంగా బిజెపి పార్టీ నేతలు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏవైతే శిబిరానికి గుజరాత్ రాష్ట్రం నుంచి హోమియో వైద్యురాలు వస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన తెలిపారు. మరియు యోగా శిక్షణ శిబిరం కూడా తేజ భారత్ వ్యవస్థాపకురాలు విశాలాక్షి నేతృత్వంలో నేర్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. పూర్తి ఆరోగ్యవంతులుగా జీవించుటకు యోగ ఎంతో ప్రాముఖ్యమైనదని దీన్ని దృష్టిలో ఉంచుకొని జూన్ 21 యోగ దినోత్సవాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించారని ఆయన తెలిపారు .ఇందులో భాగంగా ఈ వైద్య శిబిరంలో యోగా శిక్షణ శిబిరాన్ని కూడా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అన్ని రకముల ఆరోగ్య సమస్యలకు వారం రోజుల్లోనే హోమియో వైద్య శిబిరం ద్వారా ఉపశమనం లభించే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మండల కన్వీనర్ జి కృష్ణయ్య, ఎంపీపీ రాయదుర్గం ముని లక్ష్మీ ,నందకుమార్, కాట్రపల్లి పంచాయతీ సర్పంచ్ ముని సురేంద్ర, సుబ్రహ్మణ్యం రెడ్డి ,లోకేష్ ,ఎస్సీ సెల్ అధ్యక్షులు అరుణ్ కుమార్, దాము, జి మునయ్యముని, కృష్ణయ్యరమణయ్య, మునయ్య, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

-ఉపకులపతి ఆచార్య రాజారెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి ఎస్వీయూ: మహిళలు అన్ని రంగాలలో రాయించాలని, అప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె. రాజారెడ్డి పేర్కొన్నారు. వర్సిటీలోని మహిళా అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ఆడపిల్లలు అన్ని రంగాలలో ముందడుగు వేస్తున్నారని, లింగ సమానత్వ కార్యక్రమాల ద్వారా లింగ చైతన్యం కలిగిన సమాజం ఏర్పడుతుందని తెలియజేశారు. అనంతరం ఇండియన్ జర్నల్ ఆఫ్ ఉమెన్ అండ్ డెవలప్‌మెంట్ సంచికలను విడుదల చేశారు. "దిశా యాప్- మహిళలు మరియు యువతుల భద్రత" అనే అంశం పై నిర్వహించిన డ్రాయింగ్, వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫ్యాకల్టీ ఆఫ్ ఆర్ట్స్ డీన్ ఆచార్య బి. వి. మురళీధర్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి. పద్మనాభం, విస్తరణ అధ్యయన కేంద్రం డైరెక్టర్ ఆచార్య కె. సుధారాణి, మహిళా అధ్యయన కేంద్రం డైరెక్టర్ ఆచార్య డి. కృష్ణమూర్తి, అధ్యాపకులు సునీత, రమణ, రాజరాజేశ్వరి, శ్రీలత కిషోరీ, జగదీశ్వరి, ఓబులేసు, వరలక్ష్మి, శివ, అజయ్, వంశీ, రూపా తదితరులు పాల్గొన్నారు.

తిరుమల లడ్డూ కౌంటరులో రూ.2 లక్షల నగదు చోరీ

విశాలాంధ్ర - తిరుమల : తిరుమలలోని లడ్డూ కౌంటర్లలో విధులు నిర్వహిస్తున్న కార్పొరేషన్ ఉద్యోగి నుండి రూ.2 లక్షల నగదును గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు. టిటిడి విజిలెన్స్ అధికారులు సీసీ కెమెరాల ఫుటేజి ద్వారా అనుమానితుడిని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.శ్రీ లక్ష్మీ శ్రీనివాస మాన్ పవర్ కార్పొరేషన్ ద్వారా తిరుమల లడ్డూ కాంప్లెక్సులో నెల క్రితం రాజా కిషోర్ కౌంటర్ బాయ్ గా విధుల్లో చేరాడు. సోమవారం రాత్రి 36వ కౌంటరులో విధులు ముగించుకుని లడ్డూల విక్రయం ద్వారా వసూలైన రెండు లక్షల రూపాయలను తన వద్దే ఉంచుకొని గడియ పెట్టడం మరిచిపోయి కౌంటరులోనే నిద్రపోయాడు. ఉదయం చూసేసరికి నగదు సంచి కనిపించకపోవడంతో విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేశాడు. అధికారులు సీసీ కెమెరాల ఫుటేజిని పరిశీలించి పాత నేరస్తుడైన సీతాపతి అనే అనుమానితుడిని గుర్తించారు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో తిరుమల వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. నిందితుని కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా లడ్డూ కాంప్లెక్స్ కు అదనంగా 20 మంది సెక్యూరిటీ గార్డులను నియమించారు. కార్పొరేషన్ ఆధ్వర్యంలో లడ్డూ కౌంటర్లలో పనిచేస్తున్న సిబ్బందికి కౌంటర్ల నిర్వహణ, నగదు నిర్వహణ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

బస్సు యాత్రను జయప్రదం చేయండి

- విద్యార్థి, యువజన సంఘాల పిలుపు -గోడపత్రికలు విడుదల

విశాలాంధ్ర - తిరుపతి ఎస్వీయూ: రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోరుతూ విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 20 న హిందూపురం నుంచి ఇచ్ఛాపురం వరకు చేపట్టిన ప్రత్యేక హోదా సమర యాత్రను జైప్రదం చేయాలని విద్యార్థి, యువజన సంఘాల నాయకులు యువతకు పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం పరిపాలన భవనం వద్ద విద్యార్థి, యువజన సంఘాల అధ్వర్యంలో ప్రత్యేక హోదా సమర యాత్ర గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శివా రెడ్డి, జిల్లా కార్యదర్శి బండి చలపతి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవి, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కత్తి రవి, పీడిఎస్యూ ఆది శేషు, పీడిఎస్ఓ ఆశ మాట్లాడుతూ రాష్ట్రానికి హోదా ఇవ్వకుండా కేంద్రంలో మోడీ మోసం చేస్తుంటే, రాష్ట్ర ముఖ్యమంత్రి మాత్రం తనకు అధికారం వస్తానే కేంద్రంలో ఎవరు వున్నా మెడలు వంచి హోదా తెస్తానని చెప్పి ఇపుడు మోడీకి సలామ్ కొట్టడం సిగ్గు సేటుగా ఉందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా కావాలని, విశాఖ ఉక్కు ప్రవేటికరణను ఆపాలని, విశాఖను రైల్వే జోన్ గా ప్రకటించాలని, అనంతపురంలోని సెంట్రల్ యూనివర్సిటీకి నిధులు కేటాయించాలని, వైద్య విద్య సంస్థలు ఏర్పాటు చేయాలని, రాజధాని నిర్మాణానికి నిధులు విడుదల చేయాలని, నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని బస్సు యాత్ర చేస్తున్నట్లు వెల్లడించారు. హోదా సాధన కోసం ఈ నెల 20న హిందూపురంలో ప్రారంభమైన యాత్ర 27న ఉదయం 10 గంటలకు తిరుపతి కి చేరుకుంటుందని, 11 గంటలకు ఎస్వీయూలోని శ్రీనివాస ఆడిటోరియంలో పెద్ద ఎత్తున విద్యార్థి, యువజన సంఘాల అధ్వర్యంలో సభ ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు. అనంతరం శ్రీకాళహస్తికి చేరుకొని అంబేద్కర్ సర్కిల్ వద్ద సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు శశి, ఉదయ్ కుమార్, సురేష్, చిన్న, సుందర్, ప్రవీణ్, ఓం రాజ్, వంశీ, ఎస్ఎఫ్ఐ నాయకులు అక్బర్, రవి, ప్రసన్న, ఏఐవైఎఫ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

28న రథసప్తమి వేడుకలు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో ఈ నెల 28వ తేదీ శనివారం మాఘ శుద్ధ సప్తమిని పురస్కరించుకుని రథసప్తమి వేడు కలు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహ ణాధికారి కేవీ సాగర్ బాబు తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రథసప్తమి సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ రుద్ర పాదాల వద్ద ఉన్న ఛాయా ఉషాదేవి సమేత సూర్యనారాయణస్వామికి ఉదయం 6గం టలకు కలశ స్థాపన, ప్రత్యేక అభిషేకాలు నిర్వహి స్తాం'ని తెలిపారు. ఇక స్వామి అమ్మవార్ల రెండవ కాలాభిషేకం ముగిసిన తరువాత ఉదయం 7.30గం టలకు స్వామి వారిని సూర్యప్రభ వాహనం పైనా. అమ్మవారిని చప్పరం అధిష్టించి పురవీధుల్లో ఊరేగించ నున్న ట్లు సాగర్ బాబు తెలిపారు. ఈ వేడుకల్లో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

బాలికలను విద్యలో ప్రోత్సహించాలి: డాక్టర్ కళ్యాణ్

విశాలాంధ్ర- తిరుపతి : బాలికలను విద్యలో ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎర్ర వారి పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కళ్యాణ్ తెలిపారు. మంగళవారం బాలికల జాతీయ దినోత్సవం పురస్కరించుకుని కస్తూరిబా బాలికల పాఠశాల నందు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కళ్యాణ్ మాట్లాడుతూ బాలికలను విద్యలోనూ క్రీడల్లోనూ ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బాల్య వివాహాలను అరికట్టాలని పురుషులతో సమానంగా ఎదగడానికి వారికి అవకాశం ఇవ్వాలని కోరారు. తొలి మహిళ ప్రధాని ఇందిరాగాంధీ మొదలుకొని ప్రస్తుత రాష్ట్రపతి వరకు దేశం గర్వించదగ్గ మహిళలు ఎందరో మనకు ఆదర్శంగా నిలుస్తున్నారు. బేటి బచావో, బేటి పడావో, సమృద్ధి యోజన మొదలగు పథకాలను గురించి అవగాహన కల్పించారు. అనంతరం హెల్త్ ఎడ్యుకేటర్ కృష్ణమ్మ మాట్లాడుతూ బాలికలపై వివక్షత వివక్ష మాత్రం పూర్తిగా తగ్గలేదన్నారు. బాలికల అక్షరాస్యత లింగ సమానత్వం పెంపొందించినప్పుడే ఈ సమస్యను పరిష్కరించుకోగలమన్నారు. 2008లో శ్రీ శిశు సంక్షేమ శాఖ జాతీయ బాలికల దినోత్సవంకి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా జనవరి 24వ తేదీన జాతీయ బాలికల దినోత్సవం దేశవ్యాప్తంగా నిర్వహించుకోవడం జరుగుతున్నదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈ .ఓ. బాలసుబ్రమణ్యం.స్కూల్‌పరిమళ.ఐసిడిఎస్ అధికారులు. ఆరోగ్య శాఖ సిబ్బంది. విద్యార్థినిలు పాల్గొన్నారు.

తంగేళ్లపాలెంలో సచివాలయం ఏర్పాటు చేయండి: గాలి మురళీనాయుడు

విశాలాంధ్ర-తొట్టంబేడు: తంగేళ్లపాలెంలో గ్రామ సచివాలయం ఏర్పాటు చేయాలని తొట్టంబేడు మండల టీడీపీ అధ్యక్షులు గాలి మురళీనాయుడు డిమాండు చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తొట్టంబేడు మండలం తంగేళ్లపాలెంలో మంగళవారం 'ఇదేం ఖర్మమన రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించారు. గాలి మురళీనాయుడు ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ప్రజలు తమ గ్రామంలోని సమస్య లను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా గాలి మురళీనాయుడు మాట్లాడుతూ... తంగేళ్లపా ళెంలో ఏర్పాటు చేయాల్సిన గ్రామ సచివాలయాన్ని బసవయ్యపాళెంలో ఏర్పాటు చేయడం వలన ఆ గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. సచివాలయం వెళ్లాలంటే మూడు కిలోమీటర్లు పైగా వెళ్లాల్సి వస్తోందన్నారు. ఇక రైతు భరోసా కేంద్రాల్లో విక్రయించిన ధాన్యానికి నెలలు గడుస్తున్నప్పటికీ రైతులకు డబ్బు చెల్లించడం లేదన్నారు. ధాన్యానికి గిట్టుబాటు ధర లేక పోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని గాలి మురళీనాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. ఇక నారా లోకేష్ పాదయాత్ర చేస్తే జగన్ కి ఎందుకు భయమని ఆయన ప్రశ్నించారు. ఈ పాదయాత్రను ప్రజలే నడిపిస్తారన్నారు. వైసీపీ పాలనలో భూకబ్జాలు, ఇసుక మాఫియా, ఎర్రచందనం వంటి అవినీతి బాగా పెరిగి పోయిందన్నారు. అవినీతి పోవాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ హైమావతి, వెంకటరమణ , బెజవాడ హరి, సరసమ్మ, రాటకొండ కమలాకర్ నాయుడు, విక్కీ, సాయి, పచ్చా చంద్రబాబు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశంలోనే సుస్థిర అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీతోనే సుస్థిర అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ నేతలు చెప్పారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శ్రీకాళహస్తి పురపాలక సంఘం 12వ వార్డు పరిధిలో మంగళవారం చక్రాల ఉష, ఊహ ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా వారు ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైసీపీ పాలనపై అభిప్రాయం సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వైసీపీ అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పనులు పూర్తిగా ఆగిపోయాయన్నారు. వివిధ కారణాలు చూపుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు దక్కకుండా చేస్తున్నారని వారు ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు నిబంధనలకు విరుద్ధంగా పక్కదారి పట్టిస్తున్నారన్నారు. నవరత్నాల పేరుతో పేదలను మోసగిస్తున్నారన్నారు. జగన్ విధానాల కారణంగా ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతినెలా 1వ తేదీన వేతనం చెల్లించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. ఈ సమస్యలు పోవాలంటే వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో 12 వార్డు నేతలు సంధ్య ,కేశవ , జయసారథి, తెలుగు దేశం పార్టీ నాయకులు దశరథ ఆచారి, మిన్నల్ రవి, ప్రసాద రావు, ప్రకాష్ నాయుడు, డీవీ నారాయణ, ఖాదర్ బాషా, బుజ్జి, కిట్టు, ఆర్ముగం, రేణుకాదేవి, శ్రీ లక్ష్మి, ఎంఎస్ రెడ్డి, పోలూరు శ్రీనివాసులురెడ్డి, దొరబాబు, ముని కృష్ణ, ఉమేష్ రావు, గోపి, అస్మత్, కాసరం రమేష్, వజ్రంకిషోర్,భాస్కరగౌడ్, మోహన్ గౌడ్, తీర్థం వెంకటేశ్వర్లు, చాన్ బాషా, షాజహాన్ పాల్గొన్నారు.

ఆడపిల్లే పుట్టాలని అందరూ కోరుకునే స్థితి రావాలి

జాతీయ బాలికల దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

విశాలాంధ్ర- సత్యవేడు: ఆడపిల్లే పుట్టాలని అందరూ కోరుకునే స్థితి సమాజంలో రావాలని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు.మంగళవారం స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగింది. ముఖ్య అతిథులుగా జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి, వైయస్ఆర్సీపీ మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి,బెల్ట్ రమేష్,సోమశేఖర్,సీఐ శివ కుమార్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం బాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ ఆడపిల్లల సాధికారత కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నట్టు గుర్తు చేశారు.ఇందులో భాగంగానే విద్య అవకాశాలు, మెరుగైన ఆరోగ్య రక్షణ వంటి సదుపాయాలను అందుబాటులోకి తెచ్చింది అన్నారు. దీంతోపాటు బాలికల్లో నాయకత్వం సామర్థ్యాలను కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్టు ఆయన చెప్పారు. లైంగిక సమానత్వ భావన కల్పించడం జరిగిందన్నారు. బాలికల్లో మెరుగైన విద్యను కల్పించాలని ఉద్దేశంతో విద్యాపరంగా వెనుకబడిన బ్లాక్ పరిధిలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయ పేరుతో అనేక పాఠశాలలను ప్రారంభించడం జరిగిందన్నారు. బాలికల్లో ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని అంగన్వాడీ కేంద్రాల ద్వారా బలవర్ధకమైన పౌష్టికాహారం పంపిణీలో భాగంగా వైఎస్ఆర్ కిట్లను పంపిణీ చేస్తున్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు.అలాగే ఆడపిల్లల భద్రతను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేశంలో ఎక్కడా లేనివిధంగా దిశ యాప్ను అందుబాటులోకి తీసుకురావడంతో వారికి రక్షణ కవచంగా నిల్చిందన్నారు.అయితే ఆడపిల్లలు పుట్టాలని సమాజంలో ప్రతి ఒక్కరిలోనూ మార్పు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఆడపిల్లలు కూడా విద్యాపరంగా ఉన్నత స్థితికి చేరుకుంటే వారికి భవిష్యత్తు బంగారు బాట కాగలదన్నారు.ఆ దిశగా పాఠశాలలో చదువుకుంటున్న బాలికలు విద్యపై దృష్టి సారించి లక్ష్యాలను చేరుకోవాలన్నారు.బాలికల హక్కులు పట్ల అవగాహన కల్పించుకొని ముందుకు వెళ్లాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ పురుషోత్తం రెడ్డి,తహసిల్దారు సుబ్రహ్మణ్యం, ఎంపీడీవో బాలగణేష్, ఐసిడిఎస్ అధికారిని దేవకుమారి,బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు ఇందిర పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయించండి : కమిషనర్

విశాలాంధ్ర -చిత్తూరు : నగరపాలక సంస్థ పరిధిలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయించాలని చిత్తూరు నగర కమిషనర్ . జె అరుణ ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం నగరపాలక కార్యాలయంలో ఎంఈ ధన లక్ష్మి, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. అర్బన్ ఆరోగ్య కేంద్రాలు, గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేయించాలన్నారు. నగరపాలక పరిధిలో పాట్ హోల్స్ సర్వే పూర్తి చేయించి టెండర్ ప్రక్రియ చేపట్టాలని ఆదేశించారు. జగనన్న హరిత నగరాలు కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనులను వేగంగా పూర్తి చేయించాలని చెప్పారు. పనులవారీగా సమీక్ష నిర్వహించారు. నగరంలో నీటి సరఫ రాలో ఎలాంటి అంతరాయాలు ఉండరాదని, నీటికి తప్పనిసరిగా క్లోరినేషన్ చేయించాలన్నారు. అనధికార కొళాయి కనెక్షన్ గుర్తించి తొలగించాలని, రెగ్యులరైజేషన్ ప్రక్రియ చేపట్టాలన్నారు. నాగయ్య కళాక్షేత్రం మరమ్మత్తు పనులకు అంచనాలు రూపొందించి సమర్పించాలన్నారు. వీధిలైట్ల నిర్వహణ పక్కాగాచేపట్టాలనిఆదేశించారు.సమావేశంలోడీఈలువెంకటప్రసాద్, రమణ, ఏఈలు పాల్గొన్నారు.

శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ గౌరవాధ్యక్షులుగా కింగ్ ఇంద్ర

విశాలాంధ్ర-తిరుపతి : ఐ.ఎస్.ఓ. గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ గౌరవాధ్యక్షులుగా ప్రముఖ ఎన్.ఆర్.ఐ. చేజెర్ల ఇంద్రకుమార్ రాజు (కింగ్ ఇంద్ర) నియమితులయ్యారు. వేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ ఈ మేరకు నిర్ణయించారు. తిరుపతి నగరానికి చెందిన కింగ్ ఇంద్ర ప్రపంచవ్యాప్తంగా పలు వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. తన తల్లి పేరు మీద చేజెర్ల ఇంద్రాణి ఛారిటబుల్ ట్రస్ట్ నెలకొల్పి విశేష సేవలందిస్తున్నారు. భారతదేశం తో పాటు కువైట్, దుబాయ్, సింగపూర్, హాంకాంగ్, మలేసియా, శ్రీలంక తదితర దేశాల్లో వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించారు. అదే సమయంలో సామాజిక సేవకులుగా, కళాపోషకులుగా తనదైన శైలిలో గుర్తింపు పొందారు. భారతీయ కళలు, సంస్కృతి, తెలుగు భాష, సాహిత్యం పట్ల ఆసక్తితో అనేక కార్యక్రమాలను నిర్వహించారు. దశాబ్ది కాలానికి పైగా శ్రీశ్రీ కళావేదికతో ఆత్మీయ అనుబంధం కొనసాగిస్తున్నారు. కింగ్ ఇంద్ర సేవలను గుర్తించి అంతర్జాతీయ గౌరవాధ్యక్షులుగా ఆయనను ఎంపికజేసినట్లు శ్రీశ్రీ కళావేదిక ఛైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ వెల్లడించారు.ఇంద్రకు సరైన గుర్తింపు : గుత్తా హరిచేజెర్ల ఇంద్ర కుమార్ రాజు సేవలకు సరైన గుర్తింపు లభించినట్లయిందని శ్రీశ్రీ కళావేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు గుత్తా హరిసర్వోత్తమ నాయుడు అన్నారు. మంగళవారం సాయంత్రం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సాహిత్యంలో యువతరాన్ని ప్రోత్సహించడం కోసం శ్రీశ్రీ కళావేదిక ఛైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో ప్రతి నెలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అనేక ప్రపంచ రికార్డు సభలు, 116 జాతీయ శతాధిక కవి సమ్మేళనాలు విజయవంతంగా సాగాయన్నారు.పలువురి హర్షం : అంతర్జాతీయ గౌరవాధ్యక్షులుగాకింగ్ ఇంద్ర నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తంచే శారు. సంస్థ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకుపోగలరని తెలిపారు. శ్రీశ్రీ కళావేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు గుత్తా హరిసర్వోత్తమ నాయుడు, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ పతికి రమేష్ నారాయణ, తిరుపతి జిల్లా గౌరవాధ్యక్షుడు డాక్టర్ వి.ఆర్. రాసాని, జిల్లా అధ్యక్షుడు సురేంద్ర రొద్ద, జిల్లా ప్రధాన కార్యదర్శి అరవ జయపాల్ తదితరులు హర్షం వ్యక్తంచేశారు.

29న చాగంటి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో గిరిప్రదక్షిణ

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: ప్రముఖ ప్రవచనకర్త, బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ నెల 29వే తేదీ ఆదివారం శ్రీకాళహస్తి పట్టణ శివారులోని కైలాసగిరి ప్రదక్షిణ ఉంటుందని శ్రీకాళహస్తీశ్వర ఆలయ కార్యనిర్వహణాధికారి కేవీ సాగర్ బాబు తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. చాగంటి కోటేశ్వరరావు తన శిష్యబృందంతో కలసి కైలాసగిరి ప్రదక్షిణ చేస్తారన్నారని పేర్కొన్నారు. ఆసక్తి కల భక్తులు ఈ గిరి ప్రదక్షిణలో పాల్గొన వచ్చని ఆయన తెలిపారు.

కళాశాల విద్యార్థినులకు ఎల్ఎస్సి, ఎస్డిసి పుస్తకాల పంపిణి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు లైఫ్ స్కిల్ కోర్స్ (ఎల్ఎస్సి), స్కిల్ డెవలప్మెంట్ కోర్స్ (ఎస్డిసి) పుస్తకాలను పంపిణీ చేశారు. శ్రీకాళహస్తి, తెలుగు గంగా కాలనీలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం కమిషనరేట్ ఆఫ్ కొలెజియట్ ఎడ్యుకేషన్ వారి ఆధ్వర్యంలో తయారు చేయబడిన లైఫ్ స్కిల్ కోర్స్, స్కిల్ డెవలప్మెంట్ కోర్సులకు సంబంధించిన పుస్తకాలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రాజశేఖర్ విద్యార్థినిలకు పంపిణీ చేశారు. ఈ పుస్తకాలు నిష్ణాతులైన అధ్యాపకులచే విద్యార్థినులకు ఉపయోగపడేలా తయారు చేయబడినవి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ దీన్ దయాల్, ఇతర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి వేలాయుధం బహూకరణ

విశాలాంధ్ర - చిట్టమూరు: మండల పరిధిలోని మల్లాంలో వెలసి ఉన్న స్వయంభు శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కి యాకశిరి గ్రామానికి చెందిన శేఖర్ ప్రసాద్ ఆయన కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ చిల్లకూరు సాయిరెడ్డి చేతుల మీదుగా స్వామివారికి వేలాయుధం బహూకరించారు. ఈ సందర్భంగా సాయి రెడ్డి మాట్లాడుతూ భక్తులు ఆరాధ్య దైవమైన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కోరిన కోర్కెలు తీర్చే ఇష్టదైవంగా భావించిన యాకశిరి గ్రామానికి చెందిన గెంజి చంద్రశేఖర్ ప్రసాద్ స్వామివారికి 80 వేల రూపాయల విలువచేసే 1.250 గ్రాముల వెండి వేలాయుధంని ఆలయంలో స్వామివారికి విరాళంగా అందజేశారు.అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు దాతలకు వేదమంత్రాలతో,మంత్రో ధారణ చేసి స్వామివారికి అందజేసిన వేలాయుధంని స్వీకరించారు.

గడపగడప మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే సంజీవయ్య

విశాలాంధ్ర - పెళ్లకూరు: మండలంలోని అనుకోవాలి పంచాయతీ గడప గడప మన ప్రభుత్వ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కిలివేటి సంజీవయ్య హాజరయ్యారు. ప్రభుత్వం మూడు సంవత్సరాల నుండి అందించే పథకాలు లబ్ధిదారులందరికీ అందుతున్నాయని లేదా అని తెలుసుకోవడానికి ఇంటింటికి కాలపత్రాలు అందజేస్తూ వారిని అడిగి తెలుసుకుంటున్న సంజీవయ్య వారికి సమస్య ఉంటే వెంటనే పరిష్కార మార్గం చేస్తానని చెప్పడం జరిగింది. ఆప్యాయతగా అమ్మ బాగున్నావా పెన్షన్ అందిందా ఆసరా వచ్చిందా రైతు భరోసా పడిందా అంటూ పలకరించి వారికి వినతి పత్రాలు అందజేసేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, జడ్పీటిసి పిస్కిలా, ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్ రెడ్డి, చెంచురామయ్య సర్పంచ్, ఎంపీడీవో కే సురేష్ బాబు, ఆర్ ఐ సంతోష్ బాయ్, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

సీఎంకు పాలాభిషేకం చేస్తున్న గౌడ్ అన్నలు



విశాలాంధ్ర - పెళ్లకూరు : మండలంలోని పునభక పంచాయతీ నందు గౌడన్నలు సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం అర్పించడం జరిగింది. గౌడ్ అన్నలకు లైసెన్సులు మరియు లక్ష రూపాయల ఇన్సూరెన్స్ ఇప్పించారని ప్రతి గౌడన్న సీఎం జగనన్నకు కృతజ్ఞతలు తెలియజేశారు. గౌడ్ అన్నలకు 45 సంవత్సరాలు నిండితే పెన్షన్ కార్యక్రమం చేపట్టారని వారు సీఎం జగన్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నడూ లేని ఇన్సూరెన్స్ పథకాన్ని కూడా గౌడనులకు చేపట్టడం చాలా సంతోషకరంగా ఉందని అట్లా కృష్ణయ్య తెలియజేశారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన కార్యక్రమం ప్రతి గ్రామ గౌడులందరూ ఎంతో రుణపడి ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కుమారస్వామి మరియు అట్లా కృష్ణయ్య గ్రామ గౌడన్నలు పాల్గొనడం జరిగింది.

రైతుల పంట దిగుబడులను కొనుగోలు చేస్తాం

విశాలాంధ్ర- సత్యవేడు: చిరుధాన్యాలు సాగు చేసే రైతుల పంట దిగుబడులను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని సత్యవేడు వ్యవసాయ శాఖ ఏడి రమేష్ రెడ్డి చెప్పారు. మంగళవారం అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం పురస్కరించుకొని మండల పరిధిలోని మదనం బేడు, అల్లపుగుంట గ్రామాల్లో చిరుధాన్యాల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఏడి రమేష్ రెడ్డి మాట్లాడుతూ రాబోవు మే జూన్లో రైతులు విరివిగా సజ్జలు చల్లుకోవాలని సూచించారు. చిరుధాన్యాలు తినడం వల్ల బ్లడ్ షుగర్ తగ్గుతుం దన్నారు. దీంతోపాటు ఫైబర్ అధికంగా ఉండటం వల్ల జీర్ణ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశాలు ఉండవన్నారు. తిరుపతి డి ఆర్ సి ఏవో శ్రీనివాసు మాట్లాడుతూ ఈ ఏడాది సజ్జలు వేసుకున్న రైతులకి హెక్టార్కి విత్తన శుద్ధి మందులు ఇతర పురుగుమందులు సబ్సిడీ ధరలపై ఇస్తామన్నారు. 100 శాతం సివిల్ సప్లై ద్వారా బైప్యాక్ ఉంటాయని ఆయన చెప్పారు. ఒక ఎకరా వరి సాగుకు అవసరమయ్యే నీటితో నాలుగు ఎకరాలు చిరుధాన్యాలు సాగు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏవో మురళి, అల్లపగుంట సర్పంచ్ మునస్వామి,మదనంబేడుసర్పంచ్శివరంజనివెంకటేశులు,ఆర్బికే వ్యవసాయ సలహామండలి చైర్మన్ రవి ,రైతులు మరియు వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజనుల ఉజ్వల భవిష్యత్ లోకా ముఖ్యఉద్దేశం: శ్రీకృష్ణాజీ



విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : గిరిజనుల పిల్లల ఉత్సవాల భవిష్యత్తు కోసం లోకా ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశం గా పనిచేస్తున్నదని శ్రీ కృష్ణా జి పేర్కొన్నారు మండలం గాంధీపురంలో లోకా ఫౌండేషన్ వారి ఆధ్వర్య ంలో లోకేష్ దాసాజీ అధ్యక్షతన సోమవారం రాత్రి నాలెడ్జ్ సెంటర్ను (జ్ఞాన కేంద్రం) ప్రారంభించారు లోకా ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీకృష్ణాజీ,కి గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు ఈ సందర్భంగా శ్రీకృష్ణ జి మాట్లాడుతూ మారుమూల గ్రామ ప్రాంతాలలో ప్రాంతాలకు దగ్గరగా ఉన్న గిరిజన కుటు ంబాల కొరకు వారి పిల్లల భవిష్యత్తు కొరకు ప్రత్యేకమైన విద్యా కేంద్రాలను ఏర్పాటు చేసి జ్ఞానం విజ్ఞానం అందజేయడమే లోకా ఫౌండేషన్ ప్రత్యేకమైన శ్రద్ధ పెడుతున్నదన్నారు , ఇలాంటి జ్ఞాన మందిరాల ద్వార పిల్లల ఉజ్వల భవి ష్యత్తు కోసం పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని... అదేవి ధంగా గ్రామానికి చెందిన కార్యాలకు ఇతరత్రా కార్యక్రమాలకు కూడా వాడుకోవాలన్నారు మీ గ్రామాన్ని ఓల్డ్ క్లాస్విలేజ్గా తొందరలో తీర్చేదిద్దబోతు న్నామన్నారు, గ్రామ స్తులు మాన సికంగా, ఆర్థికంగా, సామాజికంగా, ఎదగా లన్నదే నా సంకల్పమ న్నారు. ఆ ధ్యాత్మిక చింతన, యోగా మీ జీవితాల్లో ఓ భాగంగా మలుచుకొని ప్రస్తుత పోటీ ప్రపంచంలో, శరవేగంగా అభివృద్ధి చెందా లన్నారు ప్రపంచంలో మీరు కూడా పోటీ పడే స్థాయికి ఎదగాలి గిరిజనుల సుఖసంతోషాలతో ఉండాలని లోకా ఫౌండేషన్ సంకల్పమన్నారు. ఈకార్యక్రమంలో దేశ విదేశీ భక్తులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నవోదయ విద్యాలయాలు ఒక వరం

నవోదయ ప్రవేశాలకు దరఖాస్తు జనవరి 31 వరకే గడువు?
ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులు
పుట్టిన తేది :01-05-2011 నుండి 30-04-2013

విశాలాంధ్ర-తిరుపతి : స్థానిక తిరుపతిలోని విశ్వం విద్యా సంస్థలకు ఈ రోజు జవహర్ నవోదయ విద్యాలయ చిత్తూరు జిల్లా ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.కాశ య్య మరియు నవోదయ విద్యాలయ అధ్యాపక బృందం విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఆధునిక విద్యతో పాటు కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం తో కూడిన విద్యను నవోదయలో అందిస్తు న్నారు. ఇక్కడ చదువుకున్న ఎంతో మంది ఐపీఏఎస్, ఐఏఎస్ వంటి ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడితే, మరెందో విదేశాల్లో ఉన్నత స్థాయిలో ఉన్నారు. 2022-2023 విద్యా సంవత్సరంలో ఐదో తరగతి చదువు తున్న విద్యార్థులు, ఆరో తరగతిలో ప్రవేశానికై ఈ నెల 31 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు అని,ప్రవేశ పరీక్ష 29 ఏప్రిల్ 2023 న జరగనుందని అర్హత కలిగిన విద్యార్థులు సద్విని యోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మరియు విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఎన్.విశ్వ నాథ్ రెడ్డి మరియు అకడమిక్ డైరెక్టర్ ఎన్.విశ్వచందన్రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వ నాథ్ రెడ్డి మాట్లాడుతూ గత 33 సంత్సరాలుగా తమ విద్యా సంస్థల నందు నవోదయ ప్రవేశ పరీక్షకు శిక్షణ పొంది నవోదయ విద్యాలయలో సీట్లు సాధించి దేశ స్థాయిలో అత్యున్నత అధికారులుగా మరియు ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడి ఉనారు అని తెలిపారు. మరింత సమాచారం కొరకు 939 9976999 / 8688888802 /03 నంబర్లను సంప్రదించగలరు

తిరుమలలో గణతంత్ర వేడుకలకు గోకులం ముస్తాబు

విశాలాంధ్ర - తిరుమల :తిరుమలలోని అదనపు ఈవో క్యాంపు కార్యాల యమైన గోకులం విశ్రాంతి భవనం గణతంత్ర వేడుకలకు ముస్తాబవుతోంది. అందులో భాగంగా టీటీడీ గార్డెన్, విద్యుత్ విభాగాలు అరుదైన పుష్పాలు, విద్యుత్ బల్బుల అలంకరణలతో సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ఈ ప్రాంగ ణంలో జనవరి 26న గురువారం గణతంత్ర వేడుకలు జరుగనున్నాయి. ఇందులో భాగంగా ఉదయం 7 గంటలకు టిటిడి ఈఓ ఎవి.ధర్మారెడ్డి జాతీయ జెండాను ఎగురవేస్తారు. అనంతరం ఈఓ సందేశాన్ని ఇస్తారు. ఈ కార్యక్రమంలో తిరుమలలోవిధులునిర్వహించే వివిధ విభాగాధిపతులు, సిబ్బంది పాల్గొంటారు.

గీతకు డాక్టరేట్ ప్రధానం

విశాలాంధ్ర - తిరుపతి ఎస్వీయూ: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం సాంఖ్యక శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి కె. గీతకు డాక్టరేట్ను ప్రదానం చేసినట్లు వర్శిటి పరీక్షల నియంత్రణ అధికారి ఎం. దామ్లా నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈమె అదే విభాగానికి చెందిన అధ్యాపకులు డాక్టర్ బి. సరోజమ్మ పర్యవేక్షణలో "ఫోర్ క్యాస్టింగ్ మెథడ్స్ విత్ న్యూరల్ నెట్వర్క్స్" అనే అంశంపై పరిశోధనా గ్రంథాన్ని వర్శిటీకి సమర్పించినందుకు డాక్టరేట్ను ప్రకటించినట్లు ఆయన పేర్కొన్నారు. గీతకు డాక్టరేట్ లభించడంపట్లపలువురు అధ్యాపకులు, పరిశోధకులు అభినందనలు తెలిపారు.

జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణానికి

రూ.5 లక్షలు ఉచితంగా మంజూరు చేయాలి

అందుకోసం ఫిబ్రవరి 6వ తారీఖున జిల్లా కలెక్టర్ కార్యాల వద్దకు తరలిరండి

- సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి

విశాలాంధ్ర - తిరుపతి: నగర కేంద్రమైన మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఇల్లు లేని నిరుపేదలకు 32 లక్షల ఇళ్లు మంజూరు చేయడం అభినందనీయమని ఆ ఇళ్ల నిర్మాణానికి ఐదు లక్షలు మంజూరు చేయాలని సిపిఐ సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సిపిఐ పోరాట బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం తిరుపతి కార్పొరేషన్ రెండవ డివిజన్లో ఆటోనగర్ గొల్లవానికుంట వినా యకనగర్ లో బాడిగిల్లల్లో ఉంటున్న జగనన్న లబ్ధిదారులతో కలిసి సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నిరుపేదలకు ఇళ్ల స్థలాలు గ్రామీణ ప్రాంతాల వారికి ఒకటిన్నర సెంటు , పట్టణ ప్రాంతాల వారికి ఒక సెంటు ఇచ్చారు మంచిదే అయినా ఇదీ సరిపోదు గ్రామీణ ప్రాంతాల వారికి మూడు సెంట్లు ఇవ్వాలని పట్టణ ప్రాంతాల్లో వారికి రెండు సెంట్లు ఇవ్వాలని సిపిఐ పోరాటం చేస్తున్నదని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఇండ్ల స్థలాలకు ఇళ్ల నిర్మాణం కొరకు 1,80,000 రూపాయలు మంజూరు చేసిందని అది కేవలం బేస్ మట్టం వేసుకోవడానికి సరిపోతుందని ఇంటి నిర్మాణం పూరి కానందు వల్ల ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేరళ ప్రభుత్వం 4 80000 మంజూరు చేసిందని అదే తరహాలో ఈ రాష్ట్రంలో నిరుపేదలకు ఐదు లక్షల మంజూరు చేయాలని ఆయన డిమాం డ్ చేశారు. నిరుపేదల ఇళ్ల స్థలాల నిర్మాణం కోసం ఐదు లక్షల ఇవ్వాలని కోరుతూ ఫిబ్రవరి 6 వ తారీఖున తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా కార్యక్రమంలో జగనన్న ఇళ్ల స్థలాల లబ్ధిదారు లందరూ పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు శివ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాభివృద్ధి కళాశాలను శ్రీసిటీలో ప్రారంభిస్తాం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర- సత్యవేడు: పరిశ్రమల ఉత్పత్తులకు అనుగుణంగా నిరుద్యోగులైన యువత యువకులకు వారి నైపుణ్యాన్ని పెంచాలనే ఉద్దేశంతో త్వరలో శ్రీ సిటీలో నైపుణ్యాభివృద్ధి కళాశాలను ప్రారంభిస్తున్న టు సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చెప్పారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల ప్రాంగణంలో నైపుణ్యాభివృద్ధి సంస్థ,సీడప్, ఎంప్లాయ్మెంట్ ఎక్చేంజ్ సంయుక్త ఆధ్వర్యంలో మెగా ఉద్యోగమేలను ఆయన ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా జడ్పీటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి, బెల్ట్ రమేష్,నైపుణ్య అభివృద్ధి సంస్థ జిల్లా అధికారి శ్యామ్ మోహన్,ఎంప్లాయిమెంట్ ఎక్చేంజ్ ఉమ్మడి జిల్లా అధికారి పద్మజ,డిఆర్డిఏ ఉద్యోగ కల్పన ఏపిఎం సుదర్శన్ రాజు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని ప్రభుత్వం మెగా ఉద్యోగ మేళాలను నిర్వహిస్తున్నట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం పారిశ్రామికరణలో శ్రీసిటీ దూసుకుపోతూ ఉపాధి కల్పనా కేంద్రంగా మారిందన్నారు. ఈ ప్రాంతంలో నివసిస్తున్న నిరుద్యోగులైన యువతీ యువకులకు ఇదివరమన్నారు. వారివారి నైపుణ్యం ఆధారంగానే కంపెనీ యాజమాన్యాలు కూడా అర్హతను బట్టి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. దీన్ని గుర్తించి నైపుణ్య అభివృద్ధి కళాశాలను త్వరలోనే శ్రీసిటీలో ప్రారంభించడానికి రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సమస్త చర్యలు చేపట్టిందన్నారు. కంపెనీలో చేరే వారు కంపెనీ ఉత్పత్తులకు అనుగుణంగా నైపుణ్యాన్ని పెంచుకోవాలని ఆయన సూచించారు. కాగా మంగళవారం జరిగిన మెగా ఉద్యోగమేళాలో దల్మిన్, అపోలో ఫార్మసీ,బ్లూస్టార్,డిక్షన్ ఇండియా,యెన్ఎస్ ఇన్స్ట్రుమెంట్,పహార్పూర్,ఎస్బిఐ క్రెడిట్ కార్డ్, ముత్తూట్ గ్రూప్,వింగ్టెక్,అల్ సెట్, సీడర్,వేర్వియన్ ఇండియా, భారత్ ఎఫ్ఐహెచ్, మెడ్ ప్లస్, ఇన్ హోని హెల్త్ సర్వీస్, జిట్ తదితర 16 కంపెనీలు సంబంధించిన ప్రతినిధులు పాల్గొని ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ నేపథ్యంలో 254 మంది హాజరుకాగా 141 మంది సెలెక్ట్ అయినట్లు డైరెక్ట్ ప్లేస్మెంట్ కోఆర్డినేటర్ దీప పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన మెగా ఉద్యోగం మేళ సాయంత్రం నాలుగు గంటలకు కొనసాగింది. తదనంతరం ఎస్సీ, ఎస్టి సబ్ ప్లాన్ పదేళ్లపాటు ప్రభుత్వం పొడిగించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి జగనన్న చిత్రపటానికి ఎమ్మెల్యే ఆదిమూలం వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పురుషోత్తం రెడ్డి, ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఉషాదేవి,నైపుణ అభివృద్ధి సంస్థ అధికారులు మురళీకృష్ణ,గణేష్,స్థానిక తహసిల్దార్ సుబ్రహ్మణ్యం,ఎంపీడీవో బాలగణేష్, వైయస్సార్ క్రాంతి పదం ఏపీఎం స్వర్ణలత,కోఆర్డినేటర్లు గంగులప్ప,పయని, జీవ, వైఎస్ఆర్సిపి నాయకులు సోమశేఖర్,ఎంపీ రవి,రాబర్ట్,సురేష్ కుమార్, టెంకాయ కృష్ణయ్య, పలువురు నిరుద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకు ఈకేవైసి చేసుకోవాలి

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని వెస్ట్ వరత్తూరు సచివాలయ పరిధిలో రైతు భరోసా కేంద్రం నందు వ్యవసాయ శాఖ అధికారి భారతి ఆధ్వర్యంలో మంగళవారం వరి ధాన్యం కొనుగోలు ఈక్రాప్ విధానంపై పౌరసరఫర అధికారి సుమతి వ్యవసాయ రైతులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా పౌర సరఫరా అధికారి రైతులతో మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు పై ఈ పంట నమోదుచేసుకోవాలి ఈకెవైసి చేసుకున్న వారి వరి ధాన్యం విక్రయించాలన్నారు, పంటలు పండించుకున్న రైతులు కచ్చితంగా ఈ క్రాఫ్, ఈకెవైసి చేసుకుంటేనే ధాన్యం విక్రయాలకు ఉపయోగపడుతుందన్నారు, పంటలుపండించిన రైతు ఈకేవైసీ చేసుకోవాలని ఇదివరకే వాలంటీర్లు రైతు భరోసా కేంద్రాలు అనుబంధంగా అవగాహన కల్పించడం జరిగిందన్నారు, వ్యవసాయ శాఖ వాలంటీర్ల వద్ద ఈ పంట ఈకేవైసీ చేసుకున్న వారు వరి ధాన్యం కొనుగోలు చేయుటకు అనుమతించబడుతుంది ధాన్యం విక్రయించే రైతులు వరి పంట 17 శాతం తక్కువగా తేమ శాతం ఉండాలి వరిలో ఏ గ్రేట్ రకము ధర 2060రూ గ్రేడ్ రకం 2040 రూ క్వింటా కొనుగోలు చేస్తారా ఫిబ్రవరి మొదటి వారానికి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు వరి ధాన్యంలో మట్టి పెల్లలు ఉండకూడదు, దాన్యములో ఇతర ధాన్యం రకములు ఉండకూడదన్నారు ప్రభుత్వం నిర్దేశించిన ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం (సొసైటీ) ద్వారా రైతులకు ధాన్యం కొనుగోలు చేసే మిల్లులకు అనుమతించబడుతుందన్నారు, ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రం (సొసైటీ) వారు సూచించిన మిల్లులు వద్దకే రైతులు తమ ధాన్యమును పంపవలెను పైన సూచించిన ప్రభుత్వ నిబంధనలు రైతులు వరి పంటను క్రయవిక్రయాలపై వ్యవసాయ శాఖ అధికారులతో సహకరించాలని దిశ నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో వాలంటీర్లు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

హెల్మెట్ ధరించే ద్విచక్ర వాహనాలు నడపాలి : డీఎస్పీ

విశాలాంధ్ర - గూడూరు : ద్విచక్ర వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని గూడూరు డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి, గూడూరు ఆర్టీఓ రవీంద్రనాథ్ లు తెలిపారు. మంగళవారం గూడూరు పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్ వద్ద నుండి జాతీయ రహదారి వరగలి క్రాస్ రోడ్ వరకు రాష్ట్ర రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా పోలీస్ శాఖ, రవాణా శాఖల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. హెల్మెట్ వినియోగించడం వలన కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. గూడూరు ఈ సందర్భంగా డీఎస్పీ సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రజల్ని చైతన్యవంతం చేసేందుకు వారం రోజులుగా రోడ్డు ప్రమాదాల నివారణ కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఆర్టీఓ రవీంద్రనాథ్ మాట్లాడుతూ యాక్సిడెంట్స్ ఫ్రీ సంవత్సరంగా నిలవాలని భద్రత వారోత్సవాలను గత 34 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నాన్నారు. ఈ కార్యక్రమంలో సిఐలు హజరత్ బాబు, దశరథ రామారావు, వెంకటేశ్వరరావు, ఎంవీఐలు జకీర్, సునీల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఎం ఏకపక్ష నిర్ణయాలతో నిధులు దుర్వినియోగం

కమిషన్లకు కక్కుర్తి పడి మెటీరియల్ కొనుగోలు - తుప్పు పట్టిపోతున్న మెటీరియల్
పునాదులతో సరిపెట్టుకున్న కట్టడాలు - స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ ఆరోపణ

విశాలాంధ్ర - గూడూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలనే సదుద్దేశంతో ప్రతిష్టాత్మకంగా నాడు నేడు పథకంతో స్కూళ్లకు నిధులు మంజూరు చేసి కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా తయారు చేస్తుంటే గూడూరు మండలం అయ్యవారిపాలెం గ్రామంలో దీనికి భిన్నమైన పరిస్థితి కనిపిస్తోంది. గూడూరు మండల పరిధిలోని అయ్యవారిపాలెం ఉన్నత పాఠశాలను రెండో దశలో నాడు - నేడు కింద ఎంపిక చేశారు. నాడు - నేడు నిధులను వినియోగించడంలో ప్రధానోపాధ్యాయులు, పాఠశాల కమిటీ చైర్మన్ తో పాటు సభ్యులతో కలిసి నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. అయ్యవారిపాలెం ఉన్నత పాఠశాలకు కోటి రూపాయలు పైగా అంచనాతో ముందుగా 15 శాతం నిధులను 19.4 లక్ష రూపాయలను విడుదల చేశారు. విడుదలైన నిధుల్లో 70 శాతం మెటీరియల్, 30 శాతం కూలీల ఖర్చులకు వినియోగించాల్సి ఉంది. కానీ దీనికి భిన్నంగా అయ్యవారిపాలెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాఠశాల కమిటీ చైర్మన్ సభ్యులతో చర్చించకుండానే ఏకపక్షంగా పని ప్రారంభించక ముందే కమిషన్ లకు కక్కుర్తి పడి అధిక మొత్తంలో మెటీరియల్ కొనుగోలు చేసి దుర్వినియోగానికి పాల్పడుతున్నారని స్కూల్ కమిటీ చైర్మన్ ఖాదర్ భాషా ఆరోపించారు. మంగళవారం ఆరన స్కూల్ ఆవలణంలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. స్కూల్ కమిటీ చైర్మన్, సభ్యులకు నిధుల వినియోగంపై సమాచారం ఇవ్వకుండానే మొత్తం నగదు ఖర్చయిపోయిందని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఐరన్ మెటీరియల్, ఇసుకను అవసరానికి మించి కొనుగోలు చేశా రని ఆరోపించారు. తోలిన ఇసుక మట్టిలో కలిసిపోవడం, ఐరన్ తుప్పు పట్టిపోవడంతో ప్రజా ధనం దుర్వినియోగం అవుతోంద న్నారు. దీనంతటికి ప్రధానో పాధ్యాయురాలు వ్యవహరిస్తున్న నిర్లక్ష్య ధోరణి కారణమని కమిటీ చైర్మన్ ఆరోపించారు. ప్రభుత్వ ఉన్న తాధికా రులు, విజిలెన్స్ అధికారులు విచారణ చేపట్టి నిధులు వినియోగంలో జరిగిన అవినీతిపై నిగ్గు తేల్చాలని ఆయన డిమాండ్ చేశారు.

మస్తానయ్యకు ఆర్ఆర్ ట్రస్ట్ ఆర్థిక సాయం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు మండలం తిమ్మసముద్రం గ్రామానికి చెందిన యువకుడు అవిసాని మస్తానయ్యకు రోడ్డు ప్రమాదంతో కాలును వైద్యులు పూర్తిగా తొలగించారు. మంగళవారం రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్టు ఫౌండర్ ఆర్ఎస్ నాయుడు మస్తానయ్యను హైదరాబాదుకు పిలిపించి కేర్ హాస్పిటల్లో వైద్యులచేత పరీక్షలు నిర్వహించారు. కృత్రిమ కాలు అమర్చడంకోసం ట్రస్టు తరుపున 50వేల రూపాయలు అందించారు. దీంతో ట్రస్ట్ సేవలను ప్రజలు కొనియాడుతున్నారు.

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

-ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి కోరుకున్నారు. జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీకాళహస్తిలో విద్యార్థుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ... వాహన చోదకులు ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించాలని కోరారు. కొంతమంది నిబంధనలు పాటించక పోవడం వలన తరచూ ప్రమాదాలు జరుగుతు న్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. ద్విచక్ర వాహన చోదకులు ప్రతి ఒక్కరూ తప్పని సరిగా హెల్మెట్ ధరించాలన్నారు. అతివేగం వల్ల ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయన్నారు. వాహన చోదకులు వేగం తగ్గించాలని సూచించారు. ప్రతి ద్విచక్రవాహన దారుడు హెల్మెట్ తప్పని సరిగా కలిగి ఉండాలనన్నారు. ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, డీయస్పీ విశ్వనాథ్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ దామోదర్ నాయుడు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు అజయ్ కుమార్, విక్రమ్, జిల్లా వక్ఫ్ బోర్డు అధ్యక్షులు సిరాజ్, నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ వేణుగోపాల్ రెడ్డి, బోర్డు మెంబర్ మున్నా రాయల్, ఆర్మార్డ్ శంకర్, నాని, సునీత సింగ్, పులి రామచంద్ర, శ్రీవారి సురేష్, ఫజల్, మురళీకృష్ణారెడ్డి, రవి, జయరామయ్య, దాము, బావాజీ, మణి, బాబు, చిట్టి, రవాణా శాఖ, పోలీస్ శాఖ వారు పాల్గొన్నారు.

మాథ్స్ ఒలింపియాడ్ పరీక్షల్లో ది స్కూల్ విద్యార్థులు ప్రతిభ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలోని ది స్కూల్ విద్యార్థులు మాథ్స్ ఒలింపియాడ్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభను చాటినట్లు కరస్పాండెంట్ జనార్దన రావు జె పవార్ తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జాతీయ స్థాయిలో నిర్వహించే మాథ్స్ ఒలింపియాడ్ మొదటి స్థాయి పరీక్షల్లో తమ పాఠశాలకు చెందిన 4, 5వ తరగతులు విద్యార్థులు పాల్గొన్నారన్నారు. వీరందరూ ఫిబ్రవరిలో జరిగే రెండవ జాతీయ స్థాయి పరీక్షల్లో పాల్గొంటారని తెలిపారు. జాతీయ స్థాయి మాథ్స్, సైన్సు పోటీ పరీక్షలకు తమ విద్యార్థులకు ఆ పాఠ్యాంశాలలో తర్ఫీదు ఇవ్వడం జరుగతోందన్నారు. దీని వలన భవిష్యత్తులో ఉన్నత విద్య, పోటీ పరీక్షలకు సోపానం అవుతుందన్నారు. ఈకార్యక్రమంలోప్రధానోపాధ్యాయురాలు వి.విశాల, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

టిటిడి పరిపాలన భవనంలో గణతంత్ర వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర -తిరుపతి : తిరుపతి టిటిడి పరిపాలన భవనంలో జనవరి 26వ తేదీ గురువారం నిర్వహించనున్న గణతంత్ర వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. పరిపాలన భవనం వెనక వైపున గల పరేడ్ మైదానంలో టిటిడి కార్యనిర్వహణాధికారి ఏవి ధర్మారెడ్డి ఉదయం 8.30 గంటలకు జాతీయ జెండాను ఎగురవేస్తారు. అనంతరం ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. విధినిర్వహణలో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేయనున్నారు. ఈ సందర్భంగా టిటిడి భద్రతా విభాగంలోని బెటాలియన్ల పరేడ్, విద్యాసంస్థల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శిస్తారు. ఈకార్యక్రమంలోటిటిడిలోనిఉన్నతాధికారులు,విభాగాధిపతులు,ఉద్యోగులుపాల్గొంటారు.

బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యం

ఆల్ ఇండియా ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీస్ యునైటెడ్ ఫోరం జాతీయ అధ్యక్షులు

విశాలాంధ్ర - గూడూరు : బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యమని ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీస్ యునైటెడ్ ఫోరం జాతీయ అధ్యక్షులు దేగ రవి రాఘవేంద్ర అన్నారు. మంగళవారం గూడూరు పెద్ద మశీదువీధి ప్రాంతంలో ఉన్న ఫోరం కార్యాలయంలో బహుజనుల చైతన్య రథయాత్ర కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనా రిటీలను చైతన్యపరిచేందుకు ఈ నెల 26వ తేదీ నుండి బహుజనుల చైతన్య రథయాత్రను గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్ నుండి 26న సాయంత్రం ప్రారంభించనున్నట్లు తెలిపారు. పార్టీలకతీతంగా రథయాత్ర విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలో 85 శాతంగా ఉన్న బహుజనులు రాజ్యాధికారానికి దూరంగా ఉంటే కేవలం 15 శాతంగా ఉన్న అగ్రవర్ణాలే రాజ్యాలేలుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దేశ స్వాతంత్ర్యం కోసం, అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన మహనీయుల త్యాగాలతో గుర్తు చేస్తూ బహుజనులను చైతన్య పరచడమే లక్ష్యంగా రథయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ ఫోరం జాతీయ ఉపాధ్యక్షులు వేగూరు విజయ్ కుమార్, ఆత్మకూరు సురేష్, ఫోరం సభ్యులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారుల సమస్యలు పరిష్కరిస్తాం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని చిరు వ్యాపారుల సమస్యలను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు తెలిపారు. మంగళవారం ఉదయం ఆయన రోడ్డు మార్జిన్ లో కూరగాయలు విక్రయించే చిరు వ్యాపారుల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలను అడిగి తెలు సుకున్నారు. అలాగే కూరగాయల మార్కెట్ వ్యాపారస్తులు, కాంట్రాక్టర్, వైసీపీ నాయకులతో కలిసి గూడూరు పట్టణంలోని ఐసిఎస్ రోడ్డులో నూతనంగా నిర్మిస్తున్న కూరగాయల మార్కెట్ పనులను పరిశీలించారు.

క్రీడల పట్ల యువత ఆసక్తి పెంచుకోవాలి

- కలవగుంట భరత్ రెడ్డి

విశాలాంధ్ర-తొట్టంబేడు: క్రీడల పట్ల యువత ఆసక్తి పెంచుకోవాలని ప్రముఖ సంఘ సేవకులు, జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి అన్నారు. తొట్టంబేడు మండలం చిన్నసింగమాలకు చెందిన యువతకు మంగళవారం ఆయన క్రికెట్ కిట్లు పంపిణీ చేశారు. క్రీడల వలన శారీరక ధారుఢ్యం పెరగడంతో పాటు మానసిక ఉల్లాసం లభిస్తుందన్నారు. యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలనే ప్రధాన ఆశయంతో తాను తొట్టంబేడు మండలంలోని ప్రతి గ్రామంలో యువతకు క్రీడా సామాగ్రి అందజేస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన చెప్పారు. ఇక అంతకు మునుపు ఆయన వీరభద్ర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్ర పదవి సాధించిన ఆయనను ఆలయ పూజారులు, గ్రామస్థులు ఘనంగా సన్మాని ంచారు. ఈ సందర్భంగా కలవకుండా భరత్ రెడ్డి మాట్లాడుతూ... వినియో గదారులకు అన్ని విధాలుగా అండగా ఉంటాన న్నారు. ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలన్నారు. సమస్యలు ఉంటే తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే వినియోగదారులకుఅవగాహనకల్పించారు. ఈకార్యక్రమంలోసింగమాలయువత,గ్రామస్థులు పాల్గొన్నారు.

సమాజంలో బాలికల పట్ల వివక్షత తగదు

- ప్రజాప్రగతి ట్రస్ట్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : సమాజంలో బాలికల పట్ల వివక్షత తగదని, అంతేకాకుండా లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడే స్కానింగ్ సెంటర్లపై తనిఖీలు నిర్వహిస్తూ ఉండాలని ప్రజాప్రగతి ట్రస్ట్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ తులిసానేజ శ్రీకాళహస్తి రూరల్ మండలం, ఎర్రగుడిపాడు గిరిజన కాలనీలో ప్రజాప్రగతి ట్రస్ట్ ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రగతి ట్రస్ట్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి 24న జాతీయ బాలిక దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమాజంలో బాలికల సంరక్షణ హక్కులు ఆరోగ్యం విద్య సామాజిక ఎదుగుదల అంశాలపై అవగాహన కలిగించారు, భారత రాజ్యాంగం ఆడామగా ఇద్దరికీ సమాన హక్కులు కలిగించింది కానీ లింగ వివక్షతతో గర్భంలో ఉండగానే స్కానింగ్ లతో లింగ నిర్ధారణ పరీక్ష చేసి ఆడపిల్ల అని తేలగానే గర్భస్రావం చేస్తున్నారని అన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించినా, తెలియపరిచినా ప్రోత్సహించిన వారిపై పీసీ అండ్ పీఎన్డీటీ 1994 చట్టం ప్రకారం రూ. 10 వేల నుంచి రూ. లక్ష వరకు జరిమానా, మూడు నుంచి ఐదు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించడం జరుగుతుందని అన్నారు. మన శాస్త్ర జ్ఞానం ఆడ పిల్లలను అంతం చేయడం దారుణమని తెలిపారు. ముచ్చివోలు గ్రామ సంరక్షణ కార్యదర్శి అనూష మాట్లాడుతూ 2011 జనాభా లెక్కల ప్రకారం ప్రతి 1000 మందికి 946 మంది మాత్రమే బాలికలు ఉన్నారని, ఆడపిల్లలు సంఖ్య తగ్గిపోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో మగ పిల్లలకు వివాహాలు చేయాలంటే ఆడపిల్లలు దొరకని పరిస్థితి ఏర్పడే ప్రమాదం ఉందని తెలిపారు. ప్రభుత్వాలు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు నిషేధ చట్టం బాల్యవాహాలు నిషేధ చట్టం చేసినప్పటికీ బాలికల పట్ల అన్యాయం జరుగుతుందని అన్నారు. 2015లో బేటి బచావో బేటి పఢావో పథకాలు ప్రభుత్వాలు చేసినప్పటికీ కొంత మార్పు వస్తున్నాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుడిపాడు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరి, గిరిజన మహిళలు, బాలికలు, ప్రజాప్రగతిట్రస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.